


జెండా గద్దె నిర్మాణం అక్రమం అంటూ నోటీసులు

# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd




గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉంది

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 209 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 27 జులై 2025


## అత్యంత విశ్వసనీయ నేతగా మోడీ

### - గ్లోబర్ లీడర్ సర్వేలో ప్రధాని టాప్



**న్యూఢిల్లీ,జూలై 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వ హించారు. ఈ సర్వేలో ప్రధాని నెం.1గా మిగతా2లో...

## టూవీలరన్‌ను ఢీకొన్న ట్యాంకర్

### - తండ్రీ, కూతుళ్ల దుర్మరణం



**రంగారెడ్డి,26(పిసిడబ్ల్యూ న్యూస్):**రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తాలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ట్యాంకర్ లారీ ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న మిగతా2లో...






### తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి

# కీలక భూమిక

**సిద్ధాంత రాజకీయాలు లేవు..స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తున్నాయ్**

**తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక**

**సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్**

**జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదాన కార్యక్రమంలో సిఎం రేవంత్**

**హైదరాబాద్,జూలై 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే ప్రత్యేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని మిగతాది 2లో...

### రేవంత్ కట్టుబానిసలుగా

# పోలీసులు



**వారు గడ్డి తింటున్నారా..అన్నం తింటున్నారా**

**మా ప్రభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం**

**బిఆర్ఎస్వీ సభలో కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్,జూలై 26(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని మిగతా2లో...

### ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్‌గా

# హైదరాబాద్




**- నోవాటెల్ హెచ్ఐసీసీలో లెక్స్ విట్ నెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ది గ్రాండ్ మాస్టర్ 2025 - హైదరాబాద్ ఎడిషన్' ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,జూలై 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్ర పంచ యవనికపై తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేస్తున్న హైద రాబాద్ 'ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్'గా మారు తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. నోవా టెల్ హెచ్ఐసీసీలో లెక్స్ విట్ నెస్ ఆధ్వర్యంలో నిర్వ హించిన 'ది గ్రాండ్ మాస్టర్ 2025 - హైదరాబాద్ ఎడిషన్' ము గింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మంత్రి ప్రసంగం ఆయన మాటల్లోనే.. 'ఒక న్యాయవాదిగానే నా ప్రస్థానం మొదలయ్యింది. ఆ తర్వాత అనుకోని పరిస్థితుల్లో రాజ కీయాల్లోకి వచ్చాను. అప్పటికీ, ఇప్పటికీ న్యాయ వ్యవస్థలో అనేక మార్పు లొచ్చాయి. ముఖ్యంగా టెక్నాలజీ వినియోగం గణనీయంగా పెరి గింది. ఏఐ ఆధారిత న్యాయ పరిశోధన, వర్చువల్ మిగతా2లో...


### గోవా గవర్నర్‌గా

## అశోక్ గజపతి ప్రమాణం

**•హాజరైన లోకేశ్ పలువురు టిడిపి నేతలు**




**పనాజి,జూలై 26(పిసిడబ్ల్యూ న్యూస్):** గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు- పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు. ఆయన వెంట మిగతా2లో...




### భారీ వర్షాలతో పొంగుతున్న

## వాగులు, వంకలు

### బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు







### కార్గిల్ యుద్ధవీరుల

## సంస్మరణ

**■ నివాళి అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని**

**న్యూఢిల్లీ,జూలై 26(పిసిడబ్ల్యూ న్యూస్):** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ.. అమర జవాన్లకు నివాళులు అర్పించారు. నాటి యుద్ధంలో పాక్‌పై విజయం కోసం జవాను లు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రధాని, రాష్ట్రపతితో పాటు- త్రివిధ దళాధిపతులు మిగతా2లో...

### డిఎం శివకుమార్, సిద్ధరామయ్యల మధ్య

## తీవ్ర విభేదాలు

**● ఢిల్లీలో ఇరు నేతల అధికారులు బాహాబాహీ**

**● ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**



# తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక

(మొదటి పేజీ తరువాయి)

సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ-, ఇక్ఫై నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమొక్రసీ తొలి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు- అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్తుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు. యూనివర్శిల నుంచే సిద్ధాంత పరమైన రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి.. పొలిటికల్ మెనేజ్‌మెంట్ పెరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు.. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్‌కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.

# అత్యంత విశ్వసనీయ నేతగా మోడీ

(మొదటి పేజీ తరువాయి)

నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు- ప్రపంచవ్యాప్తంగా మిలియన్‌ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. మార్నింగ్ కన్సల్ట్ నిర్వహిస్తున్న సర్వేల్లో మోదీ 2021 నుంచి ప్రథమ స్థానంలోనే కొనసాగుతున్నారు. సర్వేల్లో ప్రధానికి మద్దతుగా నిలుస్తున్న వారి సంఖ్య 70 శాతానికి పైగానే ఉంటోంది. 2022 సర్వేలో కూడా 13 ప్రపంచం నేతల్లో జనాదరణ పరంగా ప్రధాని టాప్‌లో నిలిచారు. ఇక 2023 నాటి సర్వేలో ఆయన అప్రూవల్ రేటింగ్స్ 76 శాతానికి ఎగబాకాయి. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన సర్వేలో విశ్వసనీయత రేటింగ్స్ గరిష్ఠంగా 78 శాతాన్ని తాకాయి. ఇక తాజా సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యూంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. స్థానాల్లో అర్జెంటీ-నా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు. 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

# టూవీలరన్‌ను ఢీకొన్న ట్యాంకర్

(మొదటి పేజీ తరువాయి)

తండ్రి, కుమార్తె మృతి చెందారు. సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షాద్‌నగర్‌కు చెందిన మచ్చేందర్.. శంషాబాద్ వర్ధమాన్ కళాశాలలో బీటెక్ చదువుతున్న తన కుమార్తె మైత్రిని కాలేజీకి పంపించేందుకు బైక్‌పై బస్టాప్‌కు బయలుదేరారు. షాద్‌నగర్ చౌరస్తా వద్దకు రాగానే వీరి ద్విచక్రవాహనాన్ని ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. మచ్చేందర్ ఘటనాస్థలిలోనే మృతి చెందగా, మైత్రికి తీవ్రగాయాలై లారీ టైర్ల మధ్యలో ఇరుక్కు పోయింది. కాపాడండి అంటూ మైత్రి చేసిన ఆర్తనాదాలు స్థానికులను కంటతడి పెట్టించాయి. ప్రమాదం జరిగిన వెంటనే అతి కష్టమ్మీద తన మొబైల్‌ను సమీపంలో ఉన్న ఓ వ్యక్తికి ఇచ్చి కుటుంబ సభ్యులకు ఫోన్ చేయాలని ప్రాథేయపడటం అక్కడి వారిని కన్నీరు పెట్టించింది. అదే సమయంలో స్నేహితురాలి నుంచి మైత్రికి ఫోన్లు రావడంతో.. స్థానికులు ప్రమాదం విషయం చెప్పి ఆమె బంధువులకు సమాచారం అందేలా చేశారు. కాసేపటికి మైత్రి కూడా కన్నుమూసిందని సీఐ తెలిపారు.లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, భార్య సునీలాగజపతి, ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారంలో పాల్గొనేందుకు టిడిపి శ్రేణులు కూడా హాజరయ్యారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రివర్గ సభ్యులు, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు, నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం అశోక్ గజపతిరాజును గోవా అధికారులు పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ స్వయంగా పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్.. గజపతిరాజుకు బొకే ఇచ్చి.. శాలువా కప్పి సన్మానించారు.

# కార్గిల్ యుద్ధవీరుల సంస్మరణ

(మొదటి పేజీ తరువాయి)

కూడా అమర జవాన్‌లకు నివాళులు అర్పించారు.మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్‌లకు తాను నివాళులు అర్పిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందించారు. దేశ సైనికుల ధైర్యసాహసాలు, సడలని పట్టు-దలకు ఈ రోజు చిహ్నమని వ్యాఖ్యాని ంచారు. వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కూడా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత మాత బిడ్డల ధైర్యసాహసాలు, త్యాగాలను ఈ రోజు గుర్తుకు తెస్తోందని అన్నారు. భారత్ సగర్వంగా తలెత్తుకునేలా జవాన్‌లు తమ జీవితాలను అంకితం చేశారని వ్యాఖ్యానించారు.1999లో పాక్‌పై యుద్ధంలో విజయాన్ని, అమర జవానుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 26న భారత్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 1999 మేలో పాక్ సైనికులు ఉగ్రవాదుల వేషాల్లో భారత్‌లోకి చొరబడ్డారు. కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన భూభాగాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. పాక్ ఆట కట్టించేందుకు భారత్ ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించింది. కఠిన వాతావరణ పరిస్థితులకు ఎదురు నిలిచిన భారత జవాన్లు అద్భుత పోరాట పటిమతో పాక్ సైనికులను తరిమి కొట్టి భారత్ భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రెండు నెలల పాటు- ఈ ఆపరేషన్ సాగింది. విజయం సాధించామని భారత్ జులై 26న అధికారికంగా ప్రకటించింది. ఇక ఈ ఆపరేషన్ సందర్భంగా 527 మంది సైనికులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు.

# రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ-ఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీ-ఆర్ సూచించారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కా దుఖాన్ ఇదేనా అని నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తీతో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం బయటపెడితే సీఎం రేవంత్ రెడ్డి లాగు తడిసిందని అన్నారు. మనం పోరాటం చేస్తేనే మూసీ కుట్రలు ఆగాయని చెప్పారు. లగచర్లలో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు. లగచర్ల ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములపై పోరాటం చేసింది విద్యార్థులేనని అన్నారు. మీ పోరాటాలకు మన లీగల్ సెల్ అండగా నిలిచిందని తెలిపారు. పోరాడిన వారికే రాజకీయంగా అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. లీగల్ సెల్ ద్వారా జిల్లాల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

# ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు రూమ్‌లు, రియల్ టైమ్ కేసు ట్రాకింగ్, ఈ-ఫైలింగ్ లాంటివి అందు బాటు లోకొచ్చాయని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.న్యాయవాదులు కేవలం కోర్టు అధికారులు మాత్రమే కాదని, సమా నత్వాన్ని అందించే వాస్తు శిల్పులు, రాజ్యాంగం దేశ ప్రజలకు ప్రసాదించిన హక్కులకు సంరక్షులని కొనియాడారు. 'ఇప్పుడు న్యా య వాదులు అంటే కేవలం న్యాయ నిపుణులు మాత్రమే కాదు. బిజి నెస్ ఎనేబులర్లు, కాంప్లియెన్స్ నావిగేటర్లు, టెక్ ఇంటిగ్రేటేడ్ అడ్వైజర్లు.అడ్మినిస్ట్రేషన్ పరంగా న్యాయపర మైన కార్యకలాపాల కోసం 63 శా తం పెద్ద భారతీయ కంపెనీలు ఏఐ, ఆటోమేషన్ పైనే ఆధా రప డుతున్నాయని నాస్కామ్ లీగల్ టెక్ రి పోర్ట్ - 2025 స్పష్టం చే స్తోంది. హై దరాబాద్ లో 120కి పైగా స్టార్టప్ కంపెనీలు ఈ-డిస్కవ రీ, డిస్ప్యూట్ అనలిటిక్, వర్చువల్ ఐపీఆర్ ప్లాట్ ఫామ్స్ తదితర రంగాల్లో నూతన ఆవిష్కరణలపై పనిచేస్తున్నాయన్నారు.5 కోట్లకు పైగా పెండింగ్ కేసులు దేశంలోని వివిధ న్యాయస్థా నాల్లో 5.15 కోట్లకు పైగా కేసులు పెండింగ్ లో ఉన్నట్లు గతేడాది డి సెంబర్ లో కేంద్రం ప్రకటించింది. వీ టిలో కేవలం జిల్లా న్యాయస్థానాల్లోనే 4.56 కోట్ల కేసులు అపరిష్కృ తంగా ఉన్నాయి. తెలంగాణ లోనూ 10 లక్షలకు పైగా కేసులు పెండింగ్ లో ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చే స్తున్నాయి. ఆలస్యమైన న్యాయం నిరాకరించబడిన న్యా యంతో సమానమని ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం జీవనోపాధిగా మాత్రమే చూడొద్దు... 'న్యాయవాద వృత్తిని కేవలం జీవనోపాధిగా మాత్రమే చూడొద్దు. సమాజం పట్ల ఒక బా ధ్యతగా భావించాలి. చట్టాన్ని తెలుసుకో వడమే కాదు, మార్పులకు అను గుణంగా సంక్లిష్ట సమస్యలను పరి ష్కరించే నేర్పును అలవర్చుకోవాలి. నిజమైన క్లయింట్ కేవలం మి మ్మల్ని నియమించు కు న్న వ్యక్తి లేదా సంస్థ మాత్రమే కాదు. మీపై ఆధారపడిన వ్యవస్థ అ ని కూడా గుర్తించాలి.రాజ్యాంగ పీఠిక ప్రకారం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అం దరికీ అందించేందుకు కృషి చేయాలి. ఎల్లప్పుడూ న్యా యం పక్షానే ఉండాలని యువ న్యాయవాదులకు సూచించారు.కార్యక్రమంలో లెక్స్ విట్ నెస్ ప్రతి నిధులు అభిజిత్, శ్రీనివాస్, పలు కంపెనీల లీ గల్ హెడ్స్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు, వంకలు

**హుస్సేన్ సాగర్‌లో నాలుగు తూములు ఎత్తివేత**

**పూర్తిస్థాయికి లక్నవరం సరస్సు నీటిమట్టం**

**కడెంలో పూర్తిస్థాయికి చేరిన నీటిమట్టం**

**హైదరాబాద్,జూలై 26(పిసిడబ్ల్యు న్యూస్):** హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వాన కురుస్తోంది. ఈ వర్షంతోపాటు- నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే వరదనీటితో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. దీంతో అధికారులు నాలుగు తూము గేట్లు- ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుల్లో జలకళ సంతరించుకుంది. వాగుల్లో క్రమంగా వరద ఉధృతి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో లక్నవరం సరస్సు జలమయంగా మారింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ సరస్సులో వరద నీరు 28 అడుగులకు చేరుకుంది.



దీంతో పాటు- మేడారంలోని జంపన్న వాగు వద్ద వరద బ్రిడ్జిని తాకేలా ప్రవహిస్తుంది. దర్శనానికి వచ్చిన భక్తులు జల్లుస్నానాలు చేస్తూ.. ప్రవాహాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వాగు వైపు వెళ్లకుండా అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిర్మల్ జిల్లాలోని కడెం జలాశయం జలకళను సంతరించుకుంది. ఈ వరద నీరు చేరడంతో కడెం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుతం 695.150 అడుగులకు చేరుకుంది. అధికారులు జలాశయం గేట్లు- ఎత్తడంతో పాలనురుగులా వరద నీరు దిగువకు ప్రవహించింది. భారీగా కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి జిల్లాలోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గాంధారి మండలం పోతంగల్ కుర్దు- నాగ్లూర్ శివారులోని పొలాలకు సుమారు 30 మంది రైతులు వరినాట్లు- వేయడానికి వెళ్లారు. పనులు ముగించుకుని సాయంత్రం తమ ఇళ్లకు వెళ్లేందుకు వారంతా ఆ ప్రాంతంలోని కాటేవాడి వాగును దాటు-తుండగా.. వరద ఉధృతి పెరగడంతో వారంతా చిక్కుకున్నారు. సుమారు మూడు గంటలపాటు- వరదలో నిరీక్షించారు. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత గుంపుగా వాగు దాటారు.

# బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు

**కృష్ణా నీటిని రాయలసీమకు తరలించే ఎత్తులు**

**నికరజలాలే లేనప్పుడే మిగులు జలాలు ఎక్కడివి**

**చంద్రబాబుకు రేవంత్ రెడ్డి పరోక్ష సహకారం**

**కృష్ణా,గోదావరి జలాలపై మరోమారు ఉద్యమిస్తాం**

**బిఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో హరీష్ రావు**



**హైదరాబాద్,జూలై 26(పిసిడబ్ల్యు న్యూస్):** సిఎం రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా మాజీ సిఎం కెసిఆర్ గుర్తుకు వస్తున్నారని మాజీ బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. గోదావరి- బనకచర్లకు కలిగే నష్టంపై బిఆర్ఎస్వీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ సందర్భంగా హరీష్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదని, రేవంత్ ఎక్కడ మాట్లాడినా కెసిఆర్ పేరును ప్రస్తావిస్తున్నారని విమర్శించారు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని, రేవంత్ రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు.. నిధులు దిల్లీకి పంపిస్తు న్నారని మండి పడ్డారు. కాంగ్రెస్, బిజెపి, చంద్రబాబు నాయుడు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పా ల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, కృష్ణా, గోదావరి జిల్లాల్లో వాటాను కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు. గురు శిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని వివరిస్తానని హరీష్ రావు పేర్కొన్నారు.

# డిప్యూటీ శివకుమార్, సిద్ధరామయ్యల మధ్య తీవ్ర విభేదాలు

- **ఢిల్లీలో ఇరు నేతల అధికారులు బాహాబాహీ**
- **ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**

**న్యూఢిల్లీ,జూలై 26(పిసిడబ్ల్యు న్యూస్):** 'సీఎం మార్పు' అంశంపై కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతున్న వేళ అనూహ్య ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని సిద్ధరామయ్య చెబుతున్నా.. తన చేతుల్లో ఏమీ లేదని డీకే శివకుమార్ అంటున్నా సీఎం పీఠం విషయంలో సిద్ధూ, డీకే వర్గాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో మరో కీలక విషయం తెరపైకి వచ్చింది. ఇటీవల దిల్లీలోని కర్ణాటక భవన్‌లో కర్ణాటక సీఎం, డిప్యూటీ- సీఎంల ప్రత్యేక అధికారులు పరస్పరం దాడి చేసుకున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో కర్ణాటక ప్రభుత్వంలో లుకలుకలు మరోసారి బయటపడ్డాయి. పార్టీ వర్గాల ప్రకారం.. సిద్ధరామయ్య వద్ద ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న మోహన్‌కుమార్ అనే అధికారి తనను షూతో కొట్టినట్లు- శివకుమార్ వద్ద పనిచేసే ప్రత్యేక అధికారి ఆంజనేయ ఆరోపించారు. . అయితే ఈ ఘర్షణకు సంబంధించిన సీసీటీ-వీ ఫుటేజీని కార్యాలయంలోని అవుట్ సోర్సింగ్ సిబ్బంది తొలగించినట్లు- తెలుస్తోం ది. ఈ విషయంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను అడుగగా ఇరువురు అధికారుల మధ్య జరిగిన ఘర్షణ విషయం తన దృష్టికి రాలేదని అన్నారు. అసలు ఏం జరిగిందో పూర్తి వివరాలు తెలుసుకున్నాక దీనిపై మాట్లాడతానని పేర్కొంటూ సమాధానం దాటవేశారు. అయితే



పదోన్నతులు, పోస్టింగ్‌ల విషయంలో ఇరువురు అధికారుల మధ్య పలుమార్లు విభేదాలు తలెత్తినట్లు- పార్టీ వర్గాలు పేర్కొంటు-న్నాయి. రాష్ట్రంలో సీఎం మార్పు వార్తల వేళ ఈ ఘటన చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

# క్రెడాయి జాతీయ ప్రెసిడెంట్ ఎలక్టెడ్ గుమ్మ రామ్ రెడ్డి వరంగల్‌లో ఘన సన్మానం







**వరంగల్, జూలై 26(పిసిడబ్ల్యూ న్యూస్):** క్రెడాయి వరంగల్ అధ్యక్షుడు నాయిని అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాఖమూరి అమర్ ఆధ్వర్యంలో శనివారం క్రెడాయి వరంగల్ కార్యాలయంలో క్రేడాయి జాతీయ అధ్యక్షుడిగా ఎలక్టడ్ (2025-27) ఎన్నికైన గుమ్మ రామ్ రెడ్డి గారిని ఘన సన్మానం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు నాయిని అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ, “2008లో సాధారణ సభ్యుడిగా క్రెడాయిలో అడుగుపెట్టి, నేడు జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం గుమ్మ రామ్ రెడ్డి కే కాదు, యావత్ తెలంగాణ బిల్డర్స్ సమాజానికి గర్వకారణం” అని పేర్కొన్నారు. వ్యాపారం పట్ల నిబద్ధతతో పాటు ఆర్కే ఫౌండేషన్ ద్వారా క్రీడాకారులు, సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు ఆర్థిక సహాయం చేసి వారిని ప్రోత్సహిoచడం, గోశాలల అభివృద్ధి, సేంద్రియ వ్యవసాయం వంటి సామాజిక కార్యక్రమాలు రామ్ రెడ్డి గారి వ్యక్తిత్వానికి నిదర్శనమని అభివర్ణించారు.గుమ్మ రామ్ రెడ్డి మాట్లాడుతూ, “బిల్డర్‌గా లాభాలకే పరిమితం కాకుండా కొనుగోలుదారుడికి న్యాయమైన ఇల్లు నిర్మించి ఇవ్వడం అత్యంత ఆనందాన్ని ఇస్తుంది. జీవితంలో డబ్బు మాత్రమే కాకుండా మానసిక సంతోషం ఇచ్చే పనులకు సమయాన్ని కేటాయించడం అవసరం” అని తెలిపారు. 2008లో క్రెడాయిలో చేరినప్పటి నుంచి వరంగల్‌తో తన అనుబంధం విడదీయరానిదని గుర్తుచేసుకున్నారు.కార్యక్రమంలో వరంగల్ ప్రధాన కార్యదర్శి శాఖమూరి అమర్ కుమారుడు, ఐఏఎస్ అధికారి శాఖమూరి శ్రీ సాయి ఆశ్రిత్ పాల్గొన్న సందర్భంగా వారిని ప్రత్యేకంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అధ్యక్షులుఈ ప్రేమ్ సాగర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సిహెచ్ పురుషోత్తం రెడ్డి ట్రెజరర్ జగన్మోహన్ క్రీడాయి వరంగల్ చైర్మన్ ఏ తిరుపతిరెడ్డి ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి రజనీకాంత్ రెడ్డి రాజేందర్ రెడ్డి మరియు ఇతర కార్యవర్గ సభ్యులు యూత్ సభ్యులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో నిబంధనలను సరళీకరణ చేయండి

**● నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి**



**మహబూబాబాద్ జిల్లా జూలై 26(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో సంక్లిష్టమైన నిబంధనలతో పేదలు ఇబ్బందుల గురవుతున్నారని వెంటనే నిబంధనలు సరలీకరించి పేదలకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి కోరారు.మరిపెడ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ను, సిపిఐ నాయకత్వం కలిసి ఇటీవల కురవి లో జరిగిన సిపిఐ జిల్లా మూడవ మహాసభలకు ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా వ్యవహరించిన రామచంద్రనాయక్ ను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను, బ్యాగును అందజేశారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లలో కఠిన తరమైన నిబంధనలతో ఇబ్బందులకు గురవుతున్న లబ్ధిదారుల గురించి వినతి పత్రాన్ని అందజేసి రెండవ విడతలో నిబంధనలను సరళీకరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎక్కువ మ%శీ%దికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ , జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, కురవి టౌన్ కార్యదర్శి, తురక రమేష్, బుడమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సింగారంలో భారతరత్న అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ రవిచంద్ర





**వరంగల్, జూలై 26(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ ప్రజలందరూ గర్వించదగ్గ గొప్ప రాజ్యాంగాన్ని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ భారతరత్న అని,ప్రజల చిరకాల వాంఛ అయిన స్వరాష్ట్రాన్ని సాధించి పెట్టిన కేసీఆర్ తెలంగాణ జాతిపిత అని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.. అంబేద్కర్ అందరివాడు అని,ఆయన ఒక కులానికో,వర్గానికో పరిమితం కాదని,మహా నాయకుడని కొనియాడారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సింగారంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎంపీ రవిచంద్ర మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య,మాజీ ఎమ్మెల్యేలు హరిప్రియ,శంకర్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ తదితరులతో కలిసి శనివారం ఆవిష్కరించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,పూలుజల్లి, కొబ్బరికాయలు కొట్టారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,మా స్వగ్రామం ఇనుగుర్తిలో నెలకొల్పిన మహనీయులు అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని గత నెల 3వతేదీన, ఇప్పుడిక్కడ ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆవిష్కరించే భాగ్యం కలుగడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యుడైన అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా గొప్పగా అభివృద్ధి చేశార న్నారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రం సచివాలయాన్ని అద్భుతంగా నిర్మించి, దానికి భారతరత్న అంబేద్కర్ పేరు పెట్టారని, పార్లమెంట్ నూతన భవనానికి కూడా అదే నామకరణం చేయాలని కేసీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున సచివాలయానికి సమీపాన 125 అడుగుల విగ్రహాన్ని కేసీఆర్ నెలకొల్పి అంబేద్కర్ పట్ల తనకున్న గౌరవభావాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ పేరిట 20లక్షల చొప్పున ఉచితంగా అందజేసి ఎస్సీ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని ఎంపీ వద్దిరాజు వివరించారు. .కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు రైతుబంధు, ఎస్సీల అభ్యున్నతికి దళితబంధు పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితబంధును 12లక్షలకు పెంచుతామని ఎన్నికల సమయంలో హామీనిచ్చి, అధికారంలోకి వచ్చాక పూర్తిగా రద్దు చేసిందన్నారు. అలవికాని 432 వాగ్దానాలు చేసి కాంగ్రెస్ అధికారం చేపట్టిందని,వాటిలో ఇప్పుడు ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోవడంతో ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని అన్నారు.కామారెడ్డి జిల్లా లింగంపేటలో దళితుడైన బీఆర్ఎస్ నాయకుడు సాయిలును పోలీసులు కొడితే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారింట్లో భోజనం చేసి కొండంత ధైర్యాన్నిచ్చారన్నారు. అధికారం అనేది శాశ్వతం కాదని, మూడేళ్లలో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం తథ్యమని స్పష్టం చేస్తూ..ఈ సత్యాన్ని కాంగ్రెస్ నాయకులు, అధికారులు,పోలీసులు గ్రహించి మసులుకోవడం మంచిదని ఎంపీ వద్దిరాజు హెచ్చరించారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు మహిళలు బొట్టు పెట్టి మంగళహారతులతో స్వాగతం పలికారు, గ్రామస్తులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రవిచంద్ర, డాక్టర్ రాజయ్య,శంకర్ నాయక్, హరిప్రియ, రాజేందర్, మహబూబాబాద్ జిల్లా మాజీ జేడ్పీ ఛైర్ పర్సన్ ఆంగోతు బిందు, విగ్రహదాత గోపీ, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు తాతా గణేష్ తదితరులు చేయిచేయి కలిపి ప్రజలకు అభివాదం చేశారు.”జై తెలంగాణ జైజై తెలంగాణ”,”జై భీమ్ జైజై భీమ్”,”సాధిద్దాం సాధిద్దాం అంబేద్కర్ ఆశయాలు సాధిద్దాం”,”జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్”,”వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి”అనే నినాదాలు హోరెత్తాయి

# గ్రామ పంచాయతీ కార్యదర్శిలు, పోస్ట్ ఆఫీస్ సిబ్బందికి పెన్షన్ పంపిణీ విధానంపై శిక్షణ తరగతులు





**మహబూబాబాద్ జిల్లా జూలై 26(పి.సి.డబ్ల్యూ న్యూస్):** శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి లు, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది సంబంధిత విభాగం వారికి పెన్షన్ పంపిణీ విధానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు, ప్రభుత్వం కల్పించే వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర వారు చేయూత పథకం ద్వారా పెన్షన్ పొందడం జరుగుతుంది, ప్రస్తుతం కొంతమందికి వేలిముద్రలు ద్వారా సాంకేతిక సమస్యలు ఏర్పడడం జరిగింది, అలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఫేస్ రీడింగ్ ద్వారా పెన్షన్ పంపిణీకి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, అన్ని గ్రామాల నుండి పంచాయతీ కార్యదర్శులు పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్కూల్ బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ సిఐ సుజాత




**వరంగల్, జూలై 26(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ముందస్తు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా స్కూల్ బస్సు నడిపే డ్రైవర్లను వారు తాగి ఉన్నారా లేదా అని పరీక్షించాలని ఆమె కోరారు, ఇటీవల కాలంలో అధిక శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని అన్నారు. ఇలాంటి ప్రమాదాల నివారణకై స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగిందని వరంగల్ ట్రాఫిక్ సిఐ సుజాత తెలిపారు.

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం

**- పలుమార్లు విన్నవించినా పట్టించుకోని విద్యుత్ అధికారులు..**

**హన్మకొండ జులై 27(పిసిడబ్ల్యు న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం సుధనపల్లి గ్రామం ఎస్సి కాలనిలో విద్యుత్ స్తంభం వంగి ప్రమాద కరంగా మారింది. దీనిని గమనించిన కాలనీ వాసులు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు ప్రస్తుతం గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎస్సి కాలని ప్రజలు ప్రాణాలను అర చేతిలో పేట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఇప్పటి కైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యను పరిష్కరించి ప్రమాద కరంగా మారిన స్తంబాన్ని తీసివేసి కొత్త స్తంభం వేయాలని ఎస్సి కాలని వాసులు గ్రామస్తులు కోరుతున్నారు.



# రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి చెందడం బాధాకరం

**● జి అభినవ్ కాంటెస్టేడ్ ఎంపీటీసీ ఎలికట్ట గ్రామం డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షాద్ నగర్**

**● వర్షాకాలంలో వాహనాలు నడిపే వారు అప్రమత్తంగా ఉండాలని సూచన**



**షాద్ నగర్, జులై 27(పిసిడబ్ల్యు న్యూస్):** షాద్ నగర్ చౌరస్తాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన తండ్రి, కూతురు మృతి చెందడం బాధాకరమని, మృతి వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎలికట్ట కంటెస్టెడ్ ఎంపీటీసీ డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి అభినవ్ విచారం వ్యక్తం చేశారు. కూతురుని కళాశాలకు పంపేందుకు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై తండ్రి, కూతురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఈ తరహా ఘటనలు ఎక్కడ కూడా చోటు చేసుకోవద్దని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతి చెందిన తండ్రి, కూతురు ల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా వాహనాలను నెమ్మదిగా నడపాలని కోరారు.

# జెండా గద్దె నిర్మాణం అక్రమం అంటూ నోటీసులు



**పరకాల,జూలై 26(పిసిడబ్ల్యూ న్యూస్):** అనుమతులు లేకుండా అక్రమంగా జెండా గద్దెను నిర్మించారంటూ నోటీసులు ఇచ్చిన ఘటన పరకాల మండలం లక్ష్మీపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం నేడు పరకాల నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన ఉంది. ఈ నేపథ్యంలో మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో కేటీఆర్ చేతిల మీదుగా బీఆర్ఎస్ జండాను ఆవిష్కరించేందుకు స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు సన్నాహాలు చేపట్టారు. అందులో భాగంగా బీఆర్ఎస్ జెండా గద్దెను నూతనంగా నిర్మించారు. కాగా జెండా గద్దెను అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించారనే నేపంతో స్థానిక పంచాయతీ కార్యదర్శి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లెబోయిన రాజుకు నోటీసులు అందించారు. దీంతో స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు నివ్వెర పోయారు. స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకుల ఒత్తిడితోనే కార్యదర్శి నోటీసులు జారీ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అభివృద్ధిపై దృష్టి పెడితే బాగుంటుందని ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేయొద్దని బిఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నారు

# విద్య, వైద్య రంగాల్లో మౌలిక మార్పులకు శ్రీకారం...

## హుజూరాబాద్ ఏసిపి మాధవి లత నివాసానికి వెళ్లి సానుభూతి నివాళు లర్పించిన కేంద్రమంత్రి బండి సంజయ్...





**కరీంనగర్ జిల్లా,జూలై26(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇటీవల మరణించిన మాధవి భర్త డీఎస్పీ మహేష్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన బండి సంజయ్.బండి సంజయ్‌తోపాటు మహేష్ కు నివాళి అర్పించిన మాజీ మేయర్ సునిల్ రావు.మహేష్ తో తనుకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న బండి సంజయ్.భోరున విలపించిన ఏసీపీ మాధవి ని ధైర్యంగా ఉండాలంటూ ఓదార్చిన కేంద్ర మంత్రిధైర్యంగా ఉంటూ బాగా చదువుకుని తండ్రి ఆశయాలను నెరవేర్చాలని మాధవి మహేష్ కుమారులకు చెప్పిన బండి సంజయ్.మహేష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని వేడుకున్న బండి సంజయ్.

## మహిళా సమస్యలన్నింటికీ శుక్రవారం సభ ఓ పరిష్కార వేదిక: సీడీపీవో



**కరీంనగర్ టౌన్ జూలై 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని వావిలాలపల్లి 3వ అంగన్వాడీ కేంద్రం, స్కూల్ ప్రాంగణంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీడీపీఓ సబిత మాట్లాడుతూ.. మహిళా సమస్యలన్నింటికీ శుక్రవారం సభ ఒక పరిష్కార వేదికగా నిలుస్తుందని అన్నారు. మహిళలు తమ సమస్యలు ఏవైనా శుక్రవారం సభలో విన్నవించుకోవచ్చని సూచించారు. ప్రతి మహిళ, గర్భిణీ, బాలింత శుక్రవారం సభకు తప్పక హాజరై తమ సమస్యలన్నింటికీ పరిష్కారించుకోవాలన్నారు.

## బస్సు, కారు ఢీ ... ముగ్గురికి గాయాలు.



**చిట్యాల, జులై 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల.జమ్మికుంట నుండి భూపాలపల్లికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు TG 02 Z 0026 చిట్యాల మండలం లోని కొత్తపేట బస్టాండు వద్ద బస్సు ఆగి నలుగురు ప్యాసింజర్లను ఎక్కించుకొని అప్పుడే కదులుతున్న సమయంలో గోపాల్పూర్ క్రాస్ నుండి ఒక షిఫ్ట్ కారు Ap 36 AX 9797 అది వేగంగా అజాగ్రత్తగా వచ్చి ప్రభుత్వ బస్సు యొక్క కుడివైపున బలంగా ఢీ కొనడంతో బస్సులో ఉన్న ఒక వ్యక్తి మోకాలికి గాయం అయిందని కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు కూడా గాయాలు అయినాయి అని అట్టిబస్ డ్రైవర్ (హుజురాబాద్ బస్ డిపో లో ఆర్టీసీ డ్రైవర్) గా పని చేస్తున్న గోలి జనార్ధన్ సన్నాఫ్ పోశెట్టి అను వ్యక్తి దరఖాస్తు ఇచ్చి అజాగ్రత్తగా వచ్చి ప్రభుత్వ బస్సును ఢీకొట్టడంతో బస్సు యొక్క బంపర్ హెడ్లైట్ బాడీ డ్యామేజ్ అయిందని కావున అందుకు కారకులైన కారు డ్రైవర్ (గట్టు రఘు నైన్ పాక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు) పై పై తగు చట్టారిత చర్యలు తీసుకోవాలని కోరగా చిట్యాల ఎస్ఐ జి శ్రవణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



- **కలెక్టర్‌తో కలిసి ఆన్ లైన్ తరగతులు ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...**

**ఇల్లంతకుంట,జూలై26(పీసీడబ్ల్యూ న్యూస్):** విద్య, వైద్య రంగాల్లో మౌలిక మార్పులకు రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఇల్లంతకుంట మండలం రహింఖాన్ పేట గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తోందని చెప్పారు. అందులో భాగంగానే పాఠశాలల్లో ముఖ్యంగా మోడల్ స్కూళ్లల్లో ఆన్ లైన్ తరగతులపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగానే ఆన్ లైన్ తరగతులు ప్రారంభిస్తున్నామన్నారు. ఈ నూతన విధానం ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థం చేసుకోవడమే కాకుండా సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఒక పాఠాన్ని మళ్లీ వినేందుకు వీలు కలుగుతుందని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ భవిష్యత్తును నిర్దేశించుకోవాలన్నారు.సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపిస్తున్నారంటూ ఎమ్మెల్యే కొనియాడారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని విజయవంతం కావాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. సెలవు రోజుల్లో విద్యార్థులకు పూర్తిగా ఆటలకే పరిమితం కాకుండా చదువు కోసం కొంత సమయం వెచ్చించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సూచించారు. గ్రాడ్యుయేషన్ మంచి పై చదువులకు వెళ్లాలంటే ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని అన్నారు. కష్టపడి చదివే విద్యార్థులు భవిష్యత్తులో బాగుపడతారని, మంచి జీవితాన్ని గడపగలుగుతారన్నారు.మోడల్ స్కూల్ లో విద్యార్థులకు కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విద్యార్థులకు గణితం, తెలుగు, అకౌంటింగ్ ఇంగ్లీష్ పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు. అలాగే





విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఆన్ లైన్ తరగతుల ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధం,రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, పేదలు అధికంగా ఉండే ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ఆన్ లైన్ తరగతుల ద్వారా ఉచితంగా శిక్షణ అందిస్తున్నామన్నారు.ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన ఉపాధ్యాయులచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢీల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని సిరిసిల్ల జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామని చెప్పారు. ప్రతి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు అత్యంత కీలకమని. దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు. కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఆన్ లైన్ తరగతులలో సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.



విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.**కలెక్టర్ కు మంత్రి పొన్నం అభినందన,** ఆన్ అకాడమీ ద్వారా విద్యార్థులకు ఆన్ లైన్ శిక్షణా తరగతులు నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేకించి అభినందించారు. ఏ జిల్లాలో లేనివిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆన్ లైన్ తరగతుల నిర్వహిస్తున్నారని తెలుసుకున్న మంత్రి కలెక్టర్ కు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు.**దివ్యాంగురాలికి చేయూత** దివ్యాంగుల ఆర్థిక పునరావాసం కింద డి.భాగ్యలక్ష్మి అనే మహిళకు ఆర్థిక చేయూతనందించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో బ్యాంగిల్, కంగన్ హాల్ పెట్టుకోవడం కోసం రూపాయలు 50,000 రూపాయల రుణం మంజూరు కాగా, ఆ చెక్కును భాగ్యలక్ష్మికి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఇల్లంతకుంట తహసీల్దార్ ఎంఏ ఫారుఖ్, మండల అభివృద్ధి అధికారి వై.శశికళ, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎనగందుల ప్రసాద్, పార్టీ నాయకులు పసుల వెంకటి, పాశం రాజేందర్ రెడ్డి, ఆకుల సత్యం, సురేందర్ రెడ్డి, బత్తిని నారాయణ తోపాటు కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల ఐక్యతకు కృషి చేస్తా: కాశెట్టి కుమార్..



**హుజూరాబాద్, జులై 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ సామాజిక కార్యకర్త, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకుడు కాశెట్టి కుమార్ తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్యనిర్వహణ కార్యదర్శిగా నియమితులయ్యారు. శుక్రవారం వేములవాడలో జరిగిన మున్నూరు కాపుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమరావు పటేల్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కాశెట్టి కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర కమిటీ ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తానని, మున్నూరు కాపుల సంక్షేమం, ఐక్యత కోసం కృషి చేస్తానని తెలిపారు. సమాజంలోని బహుజన కులాలతో సఖ్యతగా ఉంటూ సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. మున్నూరు కాపులు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడినప్పటికీ సామాజిక సేవల్లో ముందుంటారని ఆయన అన్నారు. ఈ పదవిని తనకు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమరావు పటేల్ కు, రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.కాశెట్టి కుమార్ నియామకం పట్ల పలువురు మున్నూరు కాపు, బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనను శాలువ, పుష్పగుచ్ఛంతో సన్మానించి అభినందనలు తెలిపారు. సామాజిక సేవల్లో ముందుండే కాశెట్టి కుమార్ మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి చేస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## "నీచపు ఆరోపణలు కాదు, సాక్ష్యాలతో ఆధారాలు చూపెట్టు": కౌశిక్ రెడ్డిపై ప్రణవ్ ఫైర్



**హుజూరాబాద్, జూలై 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఒడితల ప్రణవ్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మహిళలను అడ్డుపెట్టుకొని గెలిచి, అదే మహిళల పట్ల అనుచితంగా మాట్లాడటం సిగ్గుచేటని ఆయన ఆరోపించారు. కౌశిక్ రెడ్డి ఇకపై "కచరా రెడ్డి" గా పిలవబడతారని ప్రణవ్ పేర్కొన్నారు.కౌశిక్ రెడ్డి ఆరోపణలు చేయడం మానుకొని, వాటికి సంబంధించిన ఆధారాలు చూపాలని ప్రణవ్ డిమాండ్ చేశారు. హద్దులు దాటి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. హుజూరాబాద్ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి, కౌశిక్ రెడ్డి హైదరాబాద్‌లోని అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్ పనిచేస్తున్నారని ప్రణవ్ ఎద్దేవా చేశారు.ఉద్యోగాల పేరుతో కౌశిక్ రెడ్డి డబ్బులు వసూలు చేసిన చరిత్ర ఉందని, దీనిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధారాలు చూపించారని ప్రణవ్ గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు బీఆర్ఎస్ నాయకులేనని, తమ నాయకులను అడిగితే ఈ విషయం తెలుస్తుందని ఆయన అన్నారు. తన పేరు కోసం ఇంట్లోని వారిని కూడా ఫోన్ ట్యాపింగ్‌లోకి లాగడం కౌశిక్ రెడ్డి నీచ చరిత్రకు నిదర్శనమని ప్రణవ్ ఆరోపించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల పట్ల చేసిన వ్యాఖ్యలను కౌశిక్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని ప్రణవ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## కమలాపూర్‌లో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం...

- వ్యవసాయ మార్కెట్ కార్యవర్గం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..
- యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు...



రేవంత్ రెడ్డి గారిపై వ్యాఖ్యలకు నిరసనగా కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**కమలాపూర్,జూలై26(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈరోజు కమలాపూర్ మండల కేంద్రంలో హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు, ఆదేశానుసారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి చేసిన అసత్యపు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను గాడిదపై ఊరేగించి దగ్ధం చేయనైనది పాడి కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయకపోతే నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించనైనది. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యవర్గం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు తదితర 200 మంది కాంగ్రెస్ శ్రేణులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య



**చిట్యాల, జూలై 26. (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం అందుకు తండా గ్రామానికి చెందిన సంఘ దేవేందర్‌కి నాలుగు నెలల క్రితం బూజునూరు గ్రామానికి చెందిన కోమలతో వివాహం అయిందని, పెళ్లయిన మొదటి రెండు నెలలు బాగానే కలిసి ఉన్నారని తర్వాత నుండి కోమల వేరే కాపురం పెడదామని దేవేందర్ ను పలుమార్లు అంటూ ఉండేదని, దేవేందర్ అన్న అయినా సంఘ అజయ్ తన భార్యతో 24-07-2025 నాడు కలిసి వారి యొక్క అత్తమామల ఊరైన సోమనపల్లికి వెళ్ళగా అదే రోజు మృతుడి అత్త లింగాల రాజమ్మ మృతుడి వదిన, మృతుడి తో గొడవ పడగా అదే రోజు ఉదయం 11:30 గంటలకి గుర్తు తెలియని గడ్డి మందు తాగగా చికిత్స కొరకు చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చి మెరుగైన చికిత్స నిమిత్తం వైద్యులు ఎంజీఎంపి రిఫర్ చేయగా మృతుడు/దేవేందర్ కుటుంబ సభ్యులు సంతోష్ నర్సింగ్ హోమ్ పరకాలలో చేర్పించి చికిత్స చేస్తుండగా అనగా 26-07-2025 ఉదయం 10:20 గంటలకు చనిపోయాడని మృతుడి అన్న అయినా సంఘ అజయ్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపారు

# కౌశిక్ రెడ్డికి మతిభ్రమిస్తే మెంటల్ ఆసుపత్రి వైద్యులను సంప్రదించాలి...

**● బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కౌశిక్ పిచ్చి కలలు కంటున్నాడు: ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ● కౌశిక్ రెడ్డి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం ● జరగబోయే పరిణామాలకు బీఆర్ఎస్ నాయకత్వం బాధ్యత వహించవలసి ఉంటుంది: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ● కౌశిక్ రెడ్డి వ్యవహారంపై పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు...**

**కరీంనగర్,జూలై26(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ ఎమ్మెల్యే టిఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేసిన నిరాధార ఆరోపణలను ఖండిస్తూ వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ నేడు మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. హుజురాబాద్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మీద చేసిన నిరాధార ఆరోపణలను జిల్లా కాంగ్రెస్ పక్షాన, జిల్లాకు చెందిన శాసనసభ్యులుగా తీవ్రంగా ఖండిస్తున్నాం.ఫోన్ టాపింగ్ పాల్పడింది, దానిని తెలంగాణకు పరిచయం చేసిందే బిఆర్ఎస్ ప్రభుత్వం. ఫోన్ టాపింగ్ ద్వారా రాజకీయ మంత్రులను, రాజకీయ నాయకులను, సినీ నటుల ఫోన్లను, కాంట్రాక్టర్ల ఫోన్లను హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ఎవరిని వదలకుండా ట్యాప్ చేశారు.టెర్రరిస్టుల నెపంతో ఫోన్ టాపింగ్ కు పాల్పడినారు, ప్రభుత్వానికి, కోర్టులకు దొరకకుండా జాగ్రత్తపడి ఆధారాలను, రికార్డులను ధ్వంసం చేశారు. ఏదో విధంగా వార్తల్లో నిలవాలని దురుద్దేశంతో కౌశిక్ రెడ్డి ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నారు. ప్రతి మనిషికి కొన్ని హద్దులు ఉంటాయి, సొంత భార్య ఫోన్లను టాపింగు చేసిన నీచ చరిత్ర



బిఆర్ఎస్ నాయకులది.కౌశిక్ రెడ్డికి మతి భ్రమిస్తే మెంటల్ ఆసుపత్రి వెళ్లి వైద్యులను సంప్రదించాలి, పిచ్చి ముదిరితే ప్రజలే నిన్ను తరిమి కొడతారు.నీపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని జైలుకు పంపడం ఖాయం.రేవంత్ రెడ్డి ఆయన జీవితంలో ఎంతో కష్టపడి సామాన్య కార్యకర్త స్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన గొప్ప నేతకేటీఆర్ ఫామ్ హౌస్ పై డ్రోన్ ఎగురవేశారని రేవంత్ రెడ్డి 14 రోజుల రిమాండ్ పంపినారు. రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేసే ముందు ఆధారాలు ఉంటే చూపించాలి, జడ్పిటిసి నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు 26 సంవత్సరాల ప్రస్థానంలో ఆయన తన గొప్ప వ్యక్తిత్వంతో ఎదిగినారు తప్ప నీలా లుచ్చా రాజకీయాలు చేయలేదు.కెసిఆర్ కేటీఆర్ దగ్గర మార్కులు పొందడానికి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై, నాయకులపై ఆరోపణలు చేస్తున్నాడు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని పిచ్చి కలలు కంటూనాడు.మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. పాడి కౌశిక్ రెడ్డి పిచ్చి కుక్క కరిచినట్లుగా మాట్లాడుతున్నాడు, ఒక ఎమ్మెల్యేగా కాకుండా ఒక వీధి రౌడీలాగా కళ్ళు కాంపౌండ్లో మాట్లాడుకునే చిల్లర వెధవలాగా మాట్లాడుతున్నాడు, కౌశిక్ రెడ్డి వ్యవహారంపై తక్షణమే శాసనసభ స్పీకర్ జోక్యం చేసుకొని ఆయన శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయవలసిందిగా మేము స్పీకర్ సవినయంగా వేడుకుంటున్నాము. స్పీకర్ స్పందించకుంటే అసెంబ్లీ ఎదుట గాంధీ విగ్రహం సాక్షిగా నిరాహార దీక్ష చేయడానికి కూడా వెనకాడము.నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల మద్దతుతో కొనసాగుతున్న ముఖ్యమంత్రి పట్ల కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చాలా మంది మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయి. బిఆర్ఎస్ పార్టీకి మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలే చివరి ఎన్నికలు, బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తామని కౌశిక్ రెడ్డి పగటి కలలు కంటున్నారు, భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో చోటు లేదు.నిరాధార, నిబద్ధతలేని ఆరోపణలు చేయడం కౌశిక్ రెడ్డి మానుకోవాలి,సాక్షాత్తు ఒక ముఖ్యమంత్రి పట్ల ఈ విధంగా మాట్లాడితే నేటి యువతకు ఎలాంటి మెసేజ్ ఇస్తున్నాడో ఒకసారి ఆలోచించాలి.మా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్.ఎస్.యు.ఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ మరియు తెలంగాణ ప్రజానీకం కౌశిక్ రెడ్డి పట్ల తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు, కౌశికి రెడ్డి తన పద్ధతి మార్చుకోకపోతే బట్టలు ఊడదీసి కొట్టవలసి వస్తుంది.ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం.జరగబోయే పరిణామాలకు బిఆర్ఎస్ నాయకత్వం బాధ్యత వహించవలసి ఉంటుంది. కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరుపట్ల క్రిమినల్ కేస్ పెట్టాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలైన మేము నేడు పోలీస్ కమిషనర్ కి ఫిర్యాదు చేస్తున్నాం.కేవలం 20 సంవత్సరాల లోపల ఏ ముఖ్యమంత్రి కి లేని రికార్డు సృష్టించి జెడ్పిటిసిగా, శాసనమండలి సభ్యునిగా,ఎమ్మెల్య్ గా ఎంపీగా, ముఖ్యమంత్రి హోదా వరకు ఎదిగిన రేవంత్ రెడ్డి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. అలాంటి ముఖ్యమంత్రి వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసే విధంగా ఆరోపణలు చేస్తే ఎవరు సహించడానికి సిద్ధంగా లేరు.కౌశిక్ రెడ్డి భాష నడవడిక సభ్య సమాజం తలదించుకునేలా ఉందిరాజకీయంలో హుందాగా ఉండాలని కెసిఆర్ అన్నారు. మరి ఇప్పుడు కౌశిక్ రెడ్డి పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి..బిఆర్ఎస్ పార్టీ ఇలాంటి రాజకీయాలను ప్రోత్సహించ వద్దనుకుంటే వెంటనే కౌశిక్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతున్నాము.

# కలెక్టర్ పారిశుద్ధ్య కార్మికులపై కన్నెర్ర చేస్తే ఎలా..?

**● వారి బాగోగులు కూడా పట్టించుకోండి. వారి కుటుంబాలకు సరిపడా వేతనాలు ఇవ్వండి! ● గవర్నమెంట్ ఆసుపత్రులలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి ● ప్రతినెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలి**

**గోదావరిఖని,జూలై26(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ దవఖానాలో పనిచేస్తున్న కార్మికులు లంచం తీసుకున్నారన్న ఆరోపణపై ఇద్దరూ పారిశుధ్య కార్మికులను విధుల నుంచి తొలగించాలంటూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తున్నాం బిడ్డలు తప్పు చేస్తే తప్పును సరిదిద్ది సక్రమంగా నడిపించాల్సిన తండ్రి పాత్రలో ఉన్న జిల్లా కలెక్టర్ వారిని రోడ్డున పడేసే విధంగా ఆదేశాలు ఇవ్వడం పట్ల పునసమీక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరుతున్నాం. లక్షలు పెట్టి ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేసుకున్న వారు కూడా అక్కడ పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల పై ఉన్న కనికరంతో, వారు చేస్తున్న సేవను గుర్తించి ఎంతో కొంత పారితోషకాన్ని ఇవ్వడం మనం కళ్లారా అదే పద్ధతి ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా బలవంతంగా వసూలు చేస్తే అది తప్పుగా భావించాలి. ఏది ఏమైనా అతి చిన్న జీతగాళ్లుగా ఉన్న పారిశుద్ధ్య కార్మికులపై సాక్షాత్తు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవడం అందర్నీ విస్మయానికి గురిచేస్తుంది. ఇదే గవర్నమెంట్ ఆసుపత్రిలో నలుగురు కార్మికులను అన్యాయంగా తొలగించినప్పుడు స్పందించిన జిల్లా కలెక్టర్, గత ప్రభుత్వంలో ప్రగతిభవన్ నుండి వచ్చిన ఆదేశాలను సైతం దిక్కరించిన ఇదే ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్వైజర్ ను తొలగించి అతని చావుకు కారణమైన ఇదే ప్రభుత్వ ఆసుపత్రి, ఏనాడు జీతభత్యాల కోసం పట్టించుకోని ఇదే గవర్నమెంట్ ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికులపై కొరడకొట్టిన ట్టుగాగా వ్యవహరించడం సరికాదని అభిప్రాయ పడుతున్నాం. జిల్లా కలెక్టర్ పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించినట్లయితే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పని గంటలు పెంచే 282 జీవోను రద్దు చేయాలని, కార్మికులకు పిఎఫ్ కనీస పెన్షన్ 9,000 వేలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.హాస్పటల్,లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల బిల్లులు, కాంట్రాక్టర్లకు గవర్నమెంట్ ప్రతినెల బిల్లు ఇవ్వకపోవడం వల్ల కార్మికులకు నెలల తరబడి జీతాలు



పెండింగులో ఉంటున్నాయని అన్నారు.కార్మికులకు 15,600 రూపాయల జీతాలను ఇవ్వాలని సర్కులర్లను విడుదల చేసిందన్నారు. కానీ కార్మికులకు ఈజీవో ప్రకారం వేతనాలు రావడం లేదన్నారు. కాంట్రాక్టర్, బ్లీచింగ్ చీపుర్లు ఇతర మెటీరియల్ కు గవర్నమెంట్ బిల్లు ఇవ్వడంలేదని ఈ జీతాలలోనే కట్ చేస్తున్నారని చెబుతున్నారు.ఇది అన్యాయం అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలోనే కనీస వేతనాలు కార్మికులకు అమలు కావడం లేదన్నారు. ఈ కార్మికుల జీతాల విషయంలో అధికారులు బాధ్యత తీసుకొని కార్మికులకు గవర్నమెంట్ ఇచ్చిన డబ్బులైన కార్మికులకు అదే విధంగా చూడాలన్నారు. కనీస వేతనాలు లేకపోవడం వల్ల కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు సీపర్స్ సెక్యూరిటీ గార్డ్స్ పేషంట్ కేర్ తదితర రంగాల కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపు ఇస్తున్నాం.

# డఫోడిల్స్ పాఠశాలలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు






**● జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం ● డఫోడిల్స్ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ ● ఎస్ఎస్సి విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమం**

**నర్సంపేట జులై 26(పిసిడబ్ల్యూ న్యూస్):** జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు.శనివారం నర్సంపేట డోఫోడిల్స్ పాఠశాలలో దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన వీరజవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు చేర్మెన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా అమర జవాన్లకు నివాళులు అర్పించి ఈ సందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ.కార్గిల్ యుద్ధం మన భారత సైనికుల అసాధారణ ధైర్యానికి చిహ్నమని.దేశాన్ని కాపాడేందుకు వారు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని.ఈ విజయ్ దివస్ అంటే కేవలం ఓ యుద్ధ జయమే కాదు.. అది దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం.యువతలో దేశ ప్రేమ, కర్తవ్య భావన పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు కీలకమని వివరించారు. విద్యార్థులందరికి కార్గిల్ యుద్ధ నేపథ్యం, సైనికుల ప్రాణత్యాగాల గురించి అవగాహన కల్పిస్తూ, దేశాన్ని మించిన ధర్మం లేదని జవానులకు సెల్యూట్ అని అన్నారు.అనంతరం ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి అమరుల త్యాగాలను స్మరించుకుంటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో చెట్లను నాటి తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి, ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,కిరణ్మయి,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు అవకాశం కల్పించాలి

**- వికలాంగుల సంఘం నాయకుడు పుల్ల మల్లయ్య**



**చిట్యాల, జులై 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగులకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, తప్పనిసరి అవకాశం ఉన్నకాడ రిజర్వెన్లలోపోటీ చేయడానికి అవకాశం కల్పించాలని వికలాంగుల సంఘం నాయకుడు పుల్ల మల్లయ్య కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారులను కోరారు చిట్యాల మండల కేంద్రంలో మల్లయ్య మాట్లాడుతూ దేశ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగులకు అన్ని రంగాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తూన్నాయని అన్నారు . ఈ ప్రభుత్వాలు కొత్త పించలు సంక్షేమ పథకాలు, , అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళు , భూమి కొనుగోలు పథకాలు వికలాంగులకు రావలసిన అనేక పథకాలలో అన్యాయం జరుగుతుందని తెలిపారు

## శ్రీవారిని దర్శనం చేసుకున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట, జులై 26(పిసిడబ్ల్యూ న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానం కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల కొండపైన శ్రీ ఏడు కొండల వెంకటేశ్వర స్వామిని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం శ్రీవారిని దర్శనం చేసుకోవడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న చేస్తున్న పోరాటంలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న బీసీ రిజర్వేషన్ల పెంపు కల నెరవేరాలని ఆ ఏడు కొండల వాడిని వేడుకోవడం జరిగిందని అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణ

**- నర్సంపేట మండల అధ్యక్షులు, తనుగుల అంబేద్కర్**



**నర్సంపేట, జులై 26(పిసిడబ్ల్యూ న్యూస్):**నర్సంపేట రూరల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎక్స్ జెడ్పి వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు విచ్చేశారు. సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి, జూలూరు వెంకటేశ్వర్లు, వెల్దండి మార్కండేయ, అనిల్, మండల ప్రధాన కార్యదర్శిలు, బట్టు మదన్, తలపెల్లి రాము, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ అముందల రమేష్, ఉపాధ్య క్షులుబోయినిసుధాకర్మండలం ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## కరెంట్ షాక్‌తో గేదె మృతి

**హన్మకొండ జులై 27(పిసిడబ్ల్యు న్యూస్):** కరెంట్ షాక్ తో గేదె మృతి చెందిన ఘటన హసన్ పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కాశబోయిన అయిలయ్య తనకున్న గేదెలను మేత కోసం శనివారం ఉదయం కోమటిపల్లి వైపు తీసుకెళ్లాడు. కోమటిపల్లి తండా సమీపంలోకి వెళ్లగా.. గేదె మేత మేస్తున్న క్రమంలో పక్కనే ఉన్న కరెంట్ తీగ గేదెకు తగలింది. దీంతో ఒక్కసారిగా విద్యుత్తు షాక్ కు గురై గేదె అక్కడికక్కడే మృత్యువాత పడింది. దీంతో రూ.లక్ష మేర నష్టం వాటిల్లగా.. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కాశబోయిన అయిలయ్య వేడుకున్నారు.



PCW తెలుగు దినపత్రిక

ఆదివారం 27 జులై 2025

# డా. నరేష్ కుమార్ గజ్జలకు "మోస్ట్ పాపులర్ వైశ్య మేల్" అవార్డు





**హైదరాబాద్,25(పిసిడబ్ల్యు న్యూస్):** గచ్చిబౌలిలోని ప్రధాన్ కన్వెన్షన్ లో శనివారం నిర్వహించిన వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ కార్యక్రమంలో టిఎక్స్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. నరేష్ కుమార్ గజ్జల 2025 సంవత్సరానికి మోస్ట్ పాపులర్ వైశ్య మేల్ అవార్డును అందుకున్నారు. వైశ్య సమాజంలో విశిష్ట ప్రతిష్ఠ కలిగిన ఈ అవార్డ్స్ కార్యక్రమాన్ని ఎమ్మాడి ఆవిష్కరించారు. నిష్పక్షపాతమైన, నాణ్యత ఆధారిత ఓటింగ్ విధానం ద్వారా విజేతలను ఎంపిక చేశారు, ఇది ప్రజాభిప్రాయానికి నిఖార్సైన అద్దంపట్టే విధంగా సాగింది. డా. నరేష్ న్యూరోసర్జరీ రంగంలో చేసిన విశేష సేవలు, రోగుల పట్ల ఆయన చూపిన మానవత్వం, కమ్యూనిటీ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఆయన కృషి ఈ అవార్డు అందుకోడానికి ప్రధాన కారణాలయ్యాయి. ఈ గౌరవాన్ని టిఎక్స్ హాస్పిటల్స్ గర్వంగా పంచుకుంటోంది, ఎందుకంటే డా. నరేష్ మా సంస్థకు చెందిన వారు. తన వైశ్య సమాజంలో ఉత్తమ వైద్యుడిగా గుర్తింపు పొందడం మాకెంతో గర్వకారణం. ఇది ఆయన చికిత్సా నైపుణ్యం, మానవీయ సేవాభావం, కమ్యూనిటీకి ఇచ్చిన విలువైన కృషికి నిదర్శనంగా నిలిచిందని ఆస్పత్రి యాజమాన్యం ప్రకటించింది. ఈ అవార్డ్స్ కు సుమధుర ఫౌండేషన్ ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించింది. అదేవిధంగా మణేపల్లి జ్యువెల్లర్స్, వాసవి కన్స్ట్రక్షన్స్ , ఓ ఎం ఎస్ వ్యవస్థాపకులు వంటి ప్రముఖ వ్యాపారవేత్తల మద్దతుతో ఈ కార్యక్రమం మరింత ఘనతను సంతరించుకుంది. ఈ కార్యక్రమం వైశ్య సమాజపు ప్రతిభ, విశ్వాసం, మరియు పరంపరల విలువలకు అద్దం పట్టేలా అత్యంత అర్థవంతంగా కొనసాగింది.

# వర్గ సామాజిక జమిలి పోరాటాలే దోపిడికి ప్రత్యామ్నాయం

- సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలే మార్గం
- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి






**నర్సంపేట, జులై 26(పీసీడబ్ల్యూ న్యూస్):** కార్పొరేట్ పెట్టుబడి దారి అనుకూల పాలకుల దోపిడీ విధానాలకు వర్గ సామాజిక ఐక్య పోరాటాలే ప్రత్యామ్నాయన్ని చూపిస్తాయని ఆ దిశలో వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆ దిశలో ప్రజా ఉద్యమాల నిర్మించాలని ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ నగర ప్లీనరీ సమావేశం కామ్రేడ్ ఎగ్గేని మల్లిఖార్జున్, ఐతం నాగేష్, మలోత్ ప్రత్యూష అధ్యక్ష వర్గంగా కరిమాబాద్ మున్నూరు కాపు సంఘం భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలోని మతోన్మాద బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి తమ ఇష్టానుసారంగా పాలను కొనసాగిస్తూ ప్రజల ఆశలను అడియాశలు చేస్తున్నారని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలపై నిత్యవసర వస్తువుల ధరల భారం విపరీతంగా పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు నిరుద్యోగం భారీగా పెరిగిపోతుందన్నారు. ప్రజల మధ్యన ఐక్యత లేకుండా కుల మత ప్రాంత విభేదాలతో రాజ్యాంగానికి వ్యతిరే కంగా మోడీ పాలన కొనసాగుతున్నదని నిర్బంధాలను ప్రయోగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారానికి సామాజిక వర్గ పోరాటా లను ఐక్యంగా నడిపించాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉందన్నారు ఆ దిశలో ఎంసిపిఐ(యు) కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో అనేక సమస్యలు తిష్ట వేశాయని గత ప్రస్తుత పాలకులు హామీలకే పరిమితం అవుతూ జిల్లా అభివృద్ధిని విస్మరించారని విలువైన ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్న పట్టించుకోకుండా పేదలు తలదాచుకోవడానికి గుడిసెలు వేసుకుంటే మాత్రం నానా బీభత్సం చేస్తూ నిర్బంధం ప్రయోగిస్తున్నారని రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్ ను తీర్చి దిద్దుతామని గొప్పలు చెప్పి ఆచరణలో ప్రచార అర్భటం తప్ప చేసింది శూన్యమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా పోరాటాలే ప్రజా సమస్యల పరిష్కారానికి వరంగల్ జిల్లా అభివృద్ధికి తోడ్పాటును ఇస్తాయని అన్నారు. అనంతరం పార్టీ నగర నిర్మాణం ప్రజా పోరాటాలపై కామ్రేడ్ సుంచు జగదీశ్వర్ రిపోర్టు ప్రవేశపెట్టగా ప్రతినిధులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. పార్టీ రాష్ట్ర జిల్లా నాయ కులు నర్ర ప్రతాప్ మంద రవి కన్నం వెంకన్న వంగల రాగసుధ మాలోత్ సాగర్ ముక్కెర రామస్వామి పరిమళ గోవర్ధన్ రాజు మాలోతూ ప్రత్యూష తాటికాయల రత్నం మాలి ప్రభాకర్ మహమ్మద్ ఇస్మాయిల్ నరసయ్య దాసు రవి రాజేందర్ యాదగిరి మాధవి స్వప్న లతోపాటు నగరంలోని ప్రతినిధులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల సందర్శన

- ఎలుకలు కరిచిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా..



**హుజురాబాద్,జులై 26(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ పట్టణ శివారులోని బోర్నపల్లిలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలను శనివారం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా వంటగది, స్నానాల గదులు, వసతిగృహం పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ముఖ్యంగా వంట చేసే సిబ్బందికి పరిశుభ్రతపై తగిన సూచనలు చేశారు. అనంతరం, ఇటీవల ఎలుకలు కరిచిన విద్యార్థులను పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వసతిగృహంలో తక్షణమే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థులకు అవసరమైన వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణికి కీలక సూచనలు చేస్తూ, పిల్లలను ఎలుకలు, పాముల బారి నుండి కాపాడటానికి వసతిగృహంలో తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటరమణతో పాటు ఎలాబోతారం పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ మీనాక్షి, జిల్లా ఆరోగ్య విద్యాధికారి పంజాల ప్రతాప్, సామాజిక ఆరోగ్య కార్యకర్త శ్యామ్ పాల్గొన్నారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్శన పరోక్షంగా సూచిస్తుంది.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి.. అనర్హులకు ఇవ్వడం సరైనది కాదు

- ప్రతిష్ఠాత్మకమైన ప్రభుత్వ పథకాన్ని కొంతమంది అభాసుపాలు చేస్తున్నారు
- పారదర్శకత లేనట్లయితే సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలి
- ఎన్‌హెచ్‌ఆర్‌సి. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మెహిందికార్ సందీప్



**సూర్యాపేట టౌన్,జులై 26(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు, గూడులేని నిరాశ్రయులకు ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి ఇవ్వాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి తనదైన శైలిలో ప్రయత్నాలు చేస్తుంటే రాష్ట్రంలో చాలా చోట్ల అధికార పార్టీ పేరిట ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి కొందరు కంకణం కట్టుకున్నారని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మెహిందీకార్ సందీప్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షురాలు పిడమర్తి నాగేశ్వరితో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లను ఎంపిక చేయడం సరికాదని అసలైనటువంటి నిరుపే దలకు, ఒంటరి మహిళలకు చెందాల్సినటువంటి ఇండ్లను స్థానికంగా ఉన్నటువంటి కొందరు నాయకులు, ఎంపిక చేసి అధికారులు కుమ్మక్కై కార్లు , లక్షల రూపాయలు విలువ చేసే భూములు ఉన్నటువంటి వ్యక్తులకు కేటాయిస్తున్నారని అక్కడక్కడ ఒకే ఇంట్లోనే రెండు ఇండ్లు కూడా కేటాయించి నిజమైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పారదర్శకత లేనట్లయితే సంబంధించిన అధికారులని బాధ్యులని చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల సెలక్షన్ కమిటీకి సంబంధించిన అధికారుల జాబితాను తీసుకునే ప్రయత్నం చేస్తున్నామని ఆయన అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రిని, మంత్రులను, ఎమ్మెల్యేలను అప్రతిష్టపాలు చేయడానికి అధికార పార్టీ పేరిట కొంతమంది ప్రయత్నాలు చేస్తున్నట్లు పలువురు రాష్ట్ర ప్రజలు చర్చించుకుంటున్నారని ఆయన తెలిపారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు విచారణ జరిపి అర్హులైన వారికే ఇండ్లను కేటాయించాలని ఆయన కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు కోటాచారి, అధికార ప్రతినిధి నామ వేణు, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు నెల్లుట్ల వెంకట్ పాల్గొన్నారు.

# బాధ్యతగా పని చేయండి, విశ్వ విద్యాలయ ప్రతిష్టను పెంచండి

- వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి



**హన్మకొండ జులై 27(పిసిడబ్ల్యు న్యూస్):** కాకతీయ విశ్వ విద్యాలయం సహాయ రిజిస్ట్రార్లకు పదోన్నతి కాకతీయ విశ్వ విద్యాలయానికి చెందిన నలుగురు సహాయ రిజిస్ట్రార్లకు డిప్యూటీ రిజిస్ట్రార్ లుగా పదోన్నతి లభించింది. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు, వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ చేతుల మీదుగా సంబంధితులకు అందజేయబడ్డాయి. పదోన్నతి పొందిన వారిలో మహమ్మద్ హబీబుద్దిన్, యు.జి.సి. యూనిట్ సహాయ రిజిస్ట్రార్, పి. శ్రీధర్ – అడ్మినిస్ట్రేషన్ (టీచింగ్, గెజిటెడ్) విభాగం సహాయ రిజిస్ట్రార్, ఎల్. రాము – ఆడిట్ విభాగం సహాయ రిజిస్ట్రార్, డా. ఎం. నరసింహ రావు, పరీక్షల విభాగ సహాయ రిజిస్ట్రార్ లు ఉన్నారు, వీరికి మూడు దశాబ్దాలకు పైగా విశ్వవిద్యాలయంలో ఉద్యోగ అనుభవం ఉంది. ప్రతి ఒక్కరూ సుమారు 10 సంవత్సరాల పాటు క్లర్క్–కమ్–టైపిస్ట్ గా,10 సంవత్సరాల పాటు సీనియర్ అసిస్టెంట్‌గా, 4 సంవత్సరాల పాటు సూపరింటెండెంట్‌గా, అలాగే తొమ్మిది సంవత్సరాలుగా సహాయ రిజిస్ట్రార్ లు గా విధులు నిర్వహించారు. పలు విభాగాల్లో, కళాశాలలో, యూనిట్ లలో విధులు నిర్వహించారు. వీరిని ఈ సందర్భంగా, అసోసియేషన్ బద్యులు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# హుజూరాబాద్ ఎస్సీ హాస్టల్లో మద్యం ఘటనపై అధికారుల విచారణ








**హుజూరాబాద్,జూలై 26(పిసిడబ్ల్యు న్యూస్):** హుజూరాబాద్ పట్టణంలోని బుడగజంగాల కాలనీలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహంలో జరిగిన మద్యం సేవనం ఘటనపై శనివారం జిల్లా షెడ్యూల్డ్ క్యాస్ట్ హాస్టల్ డిప్యూటీ డైరెక్టర్ నాగేలేశ్వర్ విచారణ ప్రారంభించారు. శుక్రవారం రాత్రి మహేశ్ అనే పూర్వ విద్యార్థి మద్యం సేవిస్తూ పోలీసులకు పట్టుబడిన నేపథ్యంలో ఈ విచారణకు ఆదేశించారు.విచారణలో భాగంగా, డిప్యూటీ డైరెక్టర్ హాస్టల్ పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే, మద్యం సేవిస్తూ పట్టుబడిన పూర్వ విద్యార్థి మహేశ్ హాస్టల్‌లోకి ఎప్పుడు, ఎలా వచ్చాడనే వివరాలను సేకరించారు. ఈ ఘటనపై సేకరించిన పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు నాగేలేశ్వర్ తెలిపారు.హాస్టల్ సిబ్బంది డ్యూటీలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతిరోజు రాత్రి విద్యార్థుల గదులను తప్పనిసరిగా తనిఖీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ విచారణలో ఆయన వెంట అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ విజయ్ పాల్ రెడ్డి, ఇతర సిబ్బంది ఉన్నారు.

# అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రూ.5 లక్షలు

**● వచ్చేనెల 15 లోగా ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి ● ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్**

**● వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హన్మకొండ జులై 27(పిసిడబ్ల్యు న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వచ్చే నెల 15వ తేదీలోగా కేటాయించాలని, ఇందుకు అర్హులైన లబ్దిదారుల ఎంపికను వెంటనే చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేసుకోవడానికి ప్రభుత్వమే లబ్దిదారులకు 5 లక్షల రూపాయిలు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని ప్రకటించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు ఎప్పుడు చేసుకున్నారనేది ముఖ్యం కాదని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రధానమన్నారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకున్నాకూడా వాటిని పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇసుక, చెల్లింపులు, లబ్దిదారుల ఎంపికలో ఎలాంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శ్రావణ మాసం మొదలైన నేపధ్యంలో త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు కూడా ఉంటాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఫిర్యాదులు, సందేహాలు, సమస్యల పరిష్కారానికి హైదరాబాద్ లోని హౌసింగ్ కార్యాలయం లో త్వరలో ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేస్తామని తెలపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల ప్రకారం శాసన సభ్యులను భాగస్వామ్యం చేసి ప్రతి మండలంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఇందుకు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్-చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం వరంగల్ నగర అభివృద్ధిపై పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్‌రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్ని సంకల్పంతో పని చేస్తున్నామని గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పని చేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డి.పి.ఆర్. టెండర్, పనులు ప్రారంభించడానికి, పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని పని చేయాలని సూచించారు. వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందని అయితే ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని రెండు రోజుల క్రితం 205 కోట్ల రూపాయిలను విడుదల చేయడం జరిగిందని ఈ భూ సేకరణకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తామన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించి అక్కడ రాజీవ్ గాంధీ టౌన్ షిప్‌లో ఆర్, ఆర్ ప్యాకేజీ కింద 1398 మంది లబ్దిదారులను గుర్తించి 863 ప్లాట్‌లు కేటాయించడం జరిగిందని తెలపారు. ఈ కాలనీకి సంబంధించి సెప్టెంబర్ నెలాఖరు నాటికి మౌలిక సదుపాయాల కల్పన పూర్తికావాలని ఆదేశించారు. అలాగే వెటర్నరీ హాస్పిటల్, ప్రాధమిక పాఠశాల, గ్రామ పంచాయితీ కార్యాలయ భవనం నిర్మించాలని, మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.రూ. 4170 కోట్లతో 2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని పనులను వీలైనంత త్వరగా ప్రారంభించడానికి వీలుగా పనులను విభజించుకొని దశల వారీగా చేపట్టాలని సూచించారు. భద్రకాళి ఆలయ మాడవీధులతో పాటు కల్యాణ మండపం, పూజారి నివాసం విద్యుత్ అలంకరణలను వచ్చే దసరా నాటికి అందుబాటు లోకి తెచ్చేవిధంగా ప్రణాళికను రూపొందించుకొని పని చేయాలని ఆదేశించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి పనుల పర్య వేక్షణకు తానే స్వయంగా వస్తానని చెప్పారు. రోప్‌వే, గ్లాస్‌బ్రిడ్జి తో సహా అన్ని పనులు వచ్చే డిసెంబర్ కల్లా పూర్తిచేయాలన్నారు. భద్రకాళి చెరువు ప్రాంతంలో ఇంతవరకు 3.5 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించామని, 2.06 కోట్ల రూపాయిల మట్టిని విక్రయించామని అధికారులు తెలిపారు. ఈ వర్షాకాలం పూర్తయిన వెంటనే ఈ చెరువు మట్టిని తరలించాలని మంత్రి సూచించారు. ఆలయంలో యంత్రాల సాయంతో భోజన తయారీ కార్యక్రమాన్ని చేపడతామని దీనికి తగ్గట్టుగా నిర్మాణాలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనకు అనుగుణంగా వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియానికి అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు. హాస్టల్ లో విద్యార్థులకు, హాస్పిటల్ లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా చూడడానికి మండలానికి సంబంధించిన ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని తెలిపారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయిక్, శాసన సభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, , కె.నాగరాజు, గండ్ర సత్య నారాయణ, నాయని రాజేందర్, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, అంజిరెడ్డి, బండ ప్రకాష్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి వివిధ శాఖలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంజ భారీ తెగింపుకు కళ్లెం వేసే నాధుడు జిహెచ్‌ఎంసిలో లేడా.?



**జిహెచ్ఎంసి ఆఫీసులో మీడియాపై ఎదురుదాడి**

**అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే మీ అంతు చూస్తా అంటూ రెచ్చిపోయిన వైనం**

**సర్కిల్ 18 టౌన్ ప్లానింగ్ ఏసిపి ఇంజ శ్రీనివాస్**

**ప్రశ్నించే వాళ్ళంటే నాకు నచ్చరు నేను ఒక నియంతని నేనే రాజు నేనే మంత్రి ని నన్ను ఎవరు ఏం చేయలేరు.**

**అక్రమ నిర్మాణాల సంగతి మీకెందుకు నాకు నచ్చితే కోలుస్తా లేకుంటే కూల్చను నాకు ఇష్టం వచ్చినట్టు చేసుకుంటా నన్ను మీరు ఏది అడగవద్దు అంటున్న ఇంజ శ్రీనివాస్**

**ఎవ్వరికి ఏ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. అక్రమ నిర్మాణాల గురించి ఉన్నతాధికారులందరికి తెలుసు.**

**అక్రమ నిర్మాణాలను కూల్చను అంటే కూల్చను.. ఏం చేసుకుంటారో చేసుకోండి చూసుకుంటా..**

**బరితెగించి మాట్లాడుతున్న సర్కిల్ 18 ఏసిపి ఇంజ శ్రీనివాస్... వెనుక ఉన్న ఆ ఉన్నత అధికారి ఎవరు.?**

**హైదరాబాద్,జులై 27(పిసిడబ్ల్యు న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఖైరతాబాద్ జోనల్ సర్కిల్ -18 జూబ్లీహిల్స్ లో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ గత పది నెలలుగా అక్రమ నిర్మాణాలను పుట్టగొడుగుల పెంచి పోషించి అక్రమ నిర్మాణాలకు అనధికారిక సలహాదారుడుగా తనను తాను మలుచుకొని కోట్ల అవినీతి సొమ్మును వెనకేసుకొని ఇప్పుడు పత్రికలలో కథనాలు రావడంతో లంచాలు తీసుకున్నానని ఒప్పుకోలేక లంచాలు తిరిగి అక్రమ నిర్మాణదారులకు ఇవ్వలేక అక్రమ నిర్మాణాలను కాపాడలేక తీవ్రమైన ఒత్తిడిలో ఉన్న జిహెచ్ఎంసి సర్కిల్ 18 టౌన్ ప్లానింగ్ ఏసిపి ఇంజ శ్రీనివాస్ మీడియాపై ఎదురు దాడి చేయడమే శరణ్యం అనే విధంగా మారి శనివారం రోజున విజిటింగ్ అవర్స్ సమయం లో జిహెచ్ఎంసి ఖైరతాబాద్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ముందే ఎదురు దాడి చేయడం ప్రారంభించాడు. శనివారం రోజు విస్టింగ్ అవర్స్ లో డిప్యూటీ కమిషనర్ సర్కిల్ 18 సమ్మయ్య ను మర్యాదపూర్వకంగా కలవడానికి వెళ్లిన విలేకరులకు డిప్యూటీ కమిషనర్ ఛాంబర్ లోనే జిహెచ్ఎంసి సర్కిల్ -18 అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఇంజా శ్రీనివాస్ అక్కడే తారస పడడంతో డిప్యూటీ కమిషనర్ ని పలకరించడంతోపాటు ఏసీపీని కూడా గౌరవంగా పలకరించాము.సర్కిల్ -18 లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వాటిని అరికట్టే దిశగా చర్యలు తీసుకోమని 30 అక్రమ నిర్మాణాల గురించి ఫిర్యాదు చేశామని వాటిపై యాక్షన్ ఏమన్నా తీసుకుంటున్నారా సార్ అని అడగటంతో పాటు విసిటింగ్ అవర్స్ లో ప్రజలకి అందుబాటులో ఉండట్లేదు కదా తమరు, విస్టింగ్ అవర్స్ లో అందుబాటులో ఉంటే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తూ చాలా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి కదా అని వాటిని అరికట్టడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అని ప్రశ్నించారు.తాను ఒక ప్రభుత్వ ఉద్యోగి నన్న సంగతి మర్చిపోయి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ముందే డిసీ చాంబర్ లోనే నియంత లాగా వ్యవహరిస్తూ అక్రమ నిర్మాణాలపై ఏం చర్యలు తీసుకోను ఏం చేసుకుంటారో చేసుకోండి ఉన్నత అధికారులకు ఎవరికీ భయపడేది లేదు. నేను ఎవరికీ ఏం సమాధానం చెప్పను నాకు నచ్చిన వాళ్లకే సమాధానం చెప్తా నాకు నచ్చినట్టు చేస్తా నాకు కూల్చాలనిపిస్తే కూలుస్తా.. లేకపోతే కూల్చను.. నాకు రూల్స్ అంటూ లేవు సంవత్సరం,రెండు సంవత్సరాలైనా అక్రమ నిర్మాణాలని కాపాడుకుంటా నాకు ఇష్టం ఉంటే సీజ్ చేస్తా లేకపోతే చెయ్యను అంటూ మీడియా ముందే ఇష్టం వచ్చినట్టు వీరంగం సృష్టించిన సర్కిల్ -18 ఏసిపి ఇంజా శ్రీనివాస్ మీడియా ప్రతినిధులకే ఈ పరిస్థితి ఎదురు అయితే సామాన్యుల పరిస్థితి సర్కిల్ -18 లో ఎలా ఉంటుందో.? జోనల్ కమిషనర్, సిసిపి, జిహెచ్ఎంసి కమిషనర్ అర్థం చేసుకోవాలి.అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోమని అడిగే హక్కు మీకు లేదు ఎవరికి అడిగే హక్కు లేదు అంటూ సమాధానం చెప్పకుండా ఖైరతాబాద్ మున్సిపల్ కార్యాలయం తన ప్రైవేట్ ఆస్తి అన్న విధంగా నియంతలాగా సమాధానాలు చెప్పుకుంటూ అక్రమ నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకోను అనే విధంగా నాన హడావుడి చేసి మీడియా ప్రతినిధులనే భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించి పొంతన లేని సమాధానాలు చెప్పుకుంటూ అక్రమ నిర్మాణాలను పెంచి పోషిస్తున్నారు. జిహెచ్ఎంసిలోని ఉన్నతాధికారులు నన్ను ఎవరు ఏం చేయలేరు అన్నట్టు ఎవడికి చెప్పుకుంటారో చెప్పుకోండి. ఏం రాసుకుంటారో రాసుకోండి. అక్రమ నిర్మాణాలపై నేను ఎటువంటి చర్యలు తీసుకోను ఒకవేళ తీసుకున్న నాకు ఎవడికి సమాచారం చెప్పాల్సిన అవసరం లేదు. నాకు అనుకూలంగా ఉండే వ్యక్తులకి మాత్రమే ఏదైనా సమాచారం చెప్తా.. అక్రమ నిర్మాణాలపై నన్నెవరైనా ప్రశ్నిస్తే వురుకునే ప్రసక్తే లేదంటూ బూతులు మాట్లాడుతూ ప్రశ్నించిన జనం సాక్షి విలేఖరి కి తనతో పాటు ఉన్న మిగిలిన రిపోర్టర్లకు హెచ్చరించే విధంగా ప్రవర్తిస్తూ వీడియో రికార్డింగ్ చేసుకుంటే చేసుకోండి ఉన్నత అధికారులకు పంపిస్తే పంపించుకోండి. నన్ను ఏ ఉన్నతాధికారి ఏం చేయలేడు.జిహెచ్ఎంసి లో ఉన్న అందరూ ఉన్నత అధికారులకి అక్రమ నిర్మాణాల గురించి తెలుసు నన్ను ఎవరు ఏం చేయలేరు. అంటూ అక్కడి నుంచి హడావుడిగా వెళ్లిపోయారు. జిహెచ్ఎంసి లోని 30 సర్కిల్ లలో ఏ అసిస్టెంట్ సిటీ ప్లానర్ కి లేని ప్రత్యేక వెసులుబాట్లు ఈ ఏసీపీ కి ఏమైనా ఉన్నాయా.? ఎవరు ప్రశ్నించిన వారిపై తిరగబడి బూతులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి లోని ఉన్నతాధికారులు స్పందించి ఈ విషయంపై స్పష్టత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు విలేకరులు కోరుతున్నారు.

# గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉంది

**కాలానుగుణంగా జాగృతి పంథా మార్చుకుంటోంది**

**ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి**

**సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం**

**లీడర్‌గా ఎదగాలనుకున్న వారికి జాగృతి అండ**

**లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్,జులై 27(పిసిడబ్ల్యు న్యూస్):** కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నట్లు చెప్పారు.తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించుకోవడమే లీడర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొంపల్లి శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న లీడర్ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. జాగృతి కార్యకర్తలకు మానవీయ, సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అలాగే నాయకత్వ లక్షణాలు ఎలా ఉండాలో ఆమె వివరంగా తెలిపారు. ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి. తల్లి గర్భంలో నుంచి ఎవరూ నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందు కెళ్లేవాడే నాయకుడవుతాడు తప్ప.. మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాలేడని అన్నారు. సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ 11 స్థానంలో ఉందని ఓ సర్వేలో తేలింది. తోటివారి గోప్యతకు, మర్యాదకు భంగం వాటిల్లకుండా పదునైన విమర్శలు చేయడం నేర్చుకోండి. పక్కవాడిని తిడుతున్నారంటే కంటెంట్ లేనట్లు అర్థం. మహాత్మాగాంధీ ఎప్పుడూ ఎమ్మెల్యే గానో, ఎంపీగానో లేరు. కానీ, ఇప్పటికీ ఆయన్ని గుర్తు చేసుకుంటాం. సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతీ మనుగడ సాధించలేదు. సాంస్కృతిక నేపథ్యం లేని జాతి.. పునాది లేకుండా కట్టిన బిల్డింగ్ లాంటిది. తెలంగాణ జాతికి అద్భుతమైన నేపథ్యం ఉంది. దానిని పరిరక్షించేందుకే 'జాగృతి' పని చేస్తుంది. తెలంగాణ ఉద్యమ కాలంలో యాసను అవహేళన చేసిన ఓ వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించిన ఒకే ఒక సంస్థ తెలంగాణ జాగృతి. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులైనా, ఎంత పెద్ద సమస్య అయినా ఎదురొడ్డి నిలిచిన సంస్థ ఇది. తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం పని చేశాం. వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పని చేశాం. రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరకోబోదని కవిత అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యవస్థతోనైనా, ఎంతటి పెట్టుబడి వ్యవస్థతోనైనా జాగృతి నిలబడి పోరాడిందని కవిత పేర్కొన్నారు. జాగృతి లాంటి సంస్థలు తరచూ పుట్టవు, పుట్టినవి చరిత్రలో నిలవడం చాలా అరుదని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని.. పరిష్కార మార్గాలు అన్వేషించే వాడే నిజమైన నాయకుడని ఆమె అభిప్రాయపడ్డారు. సామాజిక స్పృహే మంచి నాయకుడి ప్రథమ లక్షణమని కవిత అన్నారు. మన ఇంట్లో ఉన్న చెత్తను పక్కింట్లో వేయకుండా చూసుకోవడమే సామాజిక స్పృహ అంటూ ఉదాహరణతో వివరించారు. జాగృతి కార్యకర్తలు ఈ స్పృహతో సేవా మార్గంలో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. బయట కొన్ని విమర్శలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, జాగృతి కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచించారు. వల్గర్ భాషను వాడకుండా, విషయపరమైన పదునైన సమాధానాలు ఇవ్వగలిగినవారే నిజమైన నేతలు అవుతారని వివరించారు. మహాత్మా గాంధీ చెప్పిన అహిం సా సిద్ధాంతాన్ని పాటించాలనీ, ధైర్యానికి ఉదాహరణగా సుభాష్ చంద్రబోస్ ని మనసులో ఉంచుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఏ ప్రయోజనాల కోసం కాదని, కేవలం సమాజానికి మంచి నాయకత్వం అందించాలనే దృష్టితోనే జరుపుతున్నామని ఆమె స్పష్టం చేశారు. ఎవరైనా నాయకత్వం పొందాలనుకుంటే.. జాగృతి వాళ్ల వెంట నిలుస్తుందని స్పష్టం చేశారు. బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల మహిళలు, యువత రాజకీయంగా ఎదగడానికి జాగృతి ఒక గొప్ప వేదికగా మారుతుందని ఆమె పేర్కొన్నారు.



PCW తెలుగు దినపత్రిక

ఆదివారం 27 జులై 2025

# పవన్ కల్యాణ్‌తో నాకు ఎలాంటి విభేదాలు లేవు..

# కుదిరితే మరో సినిమా చేస్తా: క్రిష్ జాగర్లమూడి



పవర్‌స్టార్ పవన్ హీరోగా వచ్చిన తాజా చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ నెల 24 ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి ఆదరణ దక్కించుకుంది. డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఈ మూవీ మొదలు కాగా, ఆయన మధ్యలో ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడంతో జ్యోతికృష్ణ చిత్రాన్ని పూర్తి చేశారు. గత ఐదేళ్లుగా వివిధ కారణాల వల్ల వాయిదాలు పడుతూ వచ్చిన ఈ మూవీ ఎట్టకేలకి విడుదలైంది. అయితే, తాజాగా క్రిష్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ తాను ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడానికి గల కారణాలు త్వరలోనే తెలుస్తాయని అన్నారు.

ఈ ప్రాజెక్ట్ నుంచి మధ్యలో వెళ్లిపోవడానికి సంబంధించిన అసలు కారణాలు త్వరలోనే అందరికీ తెలుస్తాయి అంటూ క్రిష్ క్లారిటీ ఇచ్చినట్లు సమాచారం. తనకు పవన్ తో ఎలాంటి విభేదాలు లేవని, మా మధ్య క్రియేటివ్ డిఫరెన్స్‌లు కూడా లేవంటూ ఆయన స్పష్టం చేసినట్టు మీడియా సంస్థ పేర్కొంది. తాను ఓపెన్‌గా ఉన్నానని, భవిష్యత్తులో పవన్ తో మళ్లీ సినిమా చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని కూడా వ్యాఖ్యానించినట్లు సమాచారం.


ఇక, 'హరిహర వీరమల్లు' విడుదలకు ముందు కూడా క్రిష్ సోషల్ మీడియా వేదికగా పవన్, ఏఎం రత్నంపై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. ఈ చిత్రం పూర్తవ్వడానికి పవన్ కల్యాణ్ గారు, అలాగే నిర్మాత ఏఎం రత్నం గారు ప్రధాన కారణాలు అని పేర్కొంటూ ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్ట్ చేశారు.

అటు, చిత్ర ప్రమోషన్స్ సమయంలో పవన్.. క్రిష్‌పై పలుమార్లు ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. ఈ స్క్రిప్ట్ వినగానే ఇది సాధారణ కథ కాదని అర్థమైంది. కృష్ణా తీరంలో దొరికిన కోహినూర్ వజ్రం హైదరాబాద్ సుల్తానుల దగ్గరికి ఎలా వచ్చింది.. ఆ తర్వాత దాని ప్రయాణం ఎలా సాగింది అన్న నేపథ్యంలో జరిగే కథ ఇది. క్రిష్ మంచి కాన్సెప్ట్‌తో నా దగ్గరకు వచ్చారు. అందుకు ఆయన్ని అభినందించి తీరాలి అని మెచ్చుకున్నారు.

# అద్భుతమైన డాన్స్ నెంబర్ తో షూటింగ్ పూర్తి



మెగాస్టార్ చిరంజీవి సోషియో ఫాంటసీ విజువల్ వండర్ 'విశ్వంభర' తో అలరించబోతున్నారు. అద్భుతమైన టీజర్, చార్ట్‌బస్టర్ ఫస్ట్ సింగిల్‌తో ఈ చిత్రం ఇప్పటికే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో విశ్వంభర ప్రత్యేక పుస్తకం లాంచ్ చేశారు. వశిష్ట దర్శకత్వంలో యువి క్రియేషన్స్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్‌లు విశ్వంభరను ఎపిక్ స్కేల్‌లో నిర్మిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి, మౌని రాయ్ పై చిత్రీకరించిన అద్భుతమైన డ్యాన్స్ నంబర్‌తో విశ్వంభర షూటింగ్ గ్రాండ్‌గా పూర్తయ్యింది. ఈ చిత్రం మొత్తం స్కోర్‌ను ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి కంపోజ్ చేస్తున్నారు. మాస్-అప్పీల్ ట్రాక్‌లతో అలరించే భీమ్స్ సిసిరోలియో ఈ హై-ఎనర్జీ డ్యాన్స్ నంబర్‌ను కంపోజ్ చేశారు. శ్యామ్ కాసర్ల రాసిన ఈ పాట అభిమానులకు ఒక ట్రీట్ గా ఉండబోతోంది. పుష్ప, పుష్ప 2 చిత్రాలలో బ్లాక్ బస్టర్ పాటలకు కొరియోగ్రఫీ చేసిన గణేష్ ఆచార్య ఈ పాటకు డ్యాన్స్ కోరియోగ్రఫీ సమకూర్చారు. 100 మంది డ్యాన్సర్స్‌తో ఈ సాంగ్‌ను గ్రాండ్‌గా తెరకెక్కించారు. చిరంజీవి డ్యాన్స్ ఫ్లోర్‌లోతనదైన శైలి స్టెప్పులతో అదరగొట్టారు. మంచి డ్యాన్సర్ అయిన మౌని రాయ్ తనదైన స్పార్క్‌ని జతచేశారు. గ్రాండ్ స్కేల్ లో ఉన్న ఈ పాట విజువల్ వండర్‌గా ఉండబోతోంది. ఈ చిత్రంలో త్రిష కృష్ణన్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ ముఖ్యమైన పాత్రల్లో కనిపిస్తున్నారు.




# కింగ్‌డమ్ సెన్సార్ పూర్తి

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కింగ్‌డమ్'. మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తోంది. సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసాయి. వరుస పరాజయాల తర్వాత విజయ్ దేవరకొండ నుండి ఒక హిట్ సినిమా రాబోతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. ఈ నెల 31న వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో అడుగుపెడుతోంది కింగ్‌డమ్. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది కింగ్‌డమ్. రొటీన్ రెగ్యులర్ కథ కాకుండా ఒక డిఫ్రెంట్ కథతో వస్తున్న కింగ్‌డమ్ టీమ్ ను సినిమా వీక్షించిన సెన్సార్ సభ్యులు అభినందిచారు. ముఖ్యంగా హీరో విజయ్ దేవరకొండ నటన పట్ల సెన్సార్ సభ్యుల సూపర్బ్ రెస్పాన్స్ వచ్చిందట. అయితే సినిమాలో కాస్త వైలెన్స్ ఎక్కవగా ఉందని, అలాగే లిప్ లాక్స్ వంటివి ఉండడంతో సెన్సార్ టీమ్ నుండి యూఎ సర్టిఫికెట్ ను జారీ చేసారు. అలాగే కొన్ని డబుల్ మీనింగ్ డైలాగ్స్ ను మ్యూట్ చేశారట. మరోవైపు కింగ్‌డమ్ -ట్రైలర్ మరికొన్ని కొన్ని గంటల్లో రిలీజ్ కాబోతుంది. -ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను తిరుపతిలో గ్రాండ్ గా నిర్వహించబోతున్నారు.

# రాజా సాబ్ కి కలిసొచ్చే నిధి క్రేజ్..!



ప్రస్తుతం వెండితెర మీద సందడి చేస్తున్న హరి హర వీరమల్లు సినిమాతో నిధి మళ్లీ టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. నాలుగేళ్ల క్రితం చేసిన సినిమా ఎప్పుడో తన పోర్షన్ పూర్తైనా కూడా రిలీజ్ టైం లో నిధి ఆ సినిమాకు అందించిన కోపరేషన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందుకే వీరమల్లు రిలీజ్ ఈవెంట్ లో పవన్ కళ్యాణ్ కూడా నిధి గురించి చాలా బాగా మాట్లాడారు. ఆమె సింగిల్ హ్యాండ్ గా ప్రమోట్ చేసింది ఆమెను చూసి నేను కూడా ప్రమోషన్స్ లోకి దిగా అన్నారు. సినిమా పట్ల నిధికి ఉన్న కమిట్మెంట్ చూసి అందరు సూపర్ అనేస్తున్నారు. ఐతే వీరమల్లు సినిమాతో నిధి మంచి పాపులారిటీ సంపాధించింది. ఇది రాబోతున్న ప్రభాస్ రాజా సాబ్ కి కచ్చితంగా కలిసి వచ్చే అంశమే. ప్రభాస్ రాజా సాబ్ లో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ ఇద్దరు హీరోయిన్స్ గా నటిస్తున్నారు. నిధి అగర్వాల్ వీరమల్లు తో టాలీవుడ్ లో మంచి క్రేజ్ సంపాధించింది. అమ్మడి కెరీర్ లోకి ఒకసారి తొంగి చూస్తే మిస్టర్ మజ్ను, సవ్యసాచి సినిమాలు చేసినా క్రేజ్ రాలేదు. ఆ సినిమాల ఫలితాలు నిరాశపరిచాయి. ఐతే పూరీ జగన్నాథ్ తో చేసిన ఇస్మార్ట్ శంకర్ తో కమర్షియల్ సక్సెస్ అందుకుంది నిధి అగర్వాల్. ఆ సినిమా ఇచ్చిన బూస్టింగ్ తో వరుస సినిమాలు చేస్తుంది అనుకుంటే గల్లా అశోక్ తో హీరో సినిమా చేసి ఆ తర్వాత కోలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. అక్కడ మంచి పాపులారిటీ తెచ్చుకున్నా ఎందుకో మళ్లీ అమ్మడికి ఛాన్సులు రాలేదు. ఐతే వీరమల్లు సినిమాపై చాలా హోప్స్ పెట్టుకున్న నిధి కరెక్ట్ టైం లో మంచి ప్రమోషన్ సపోర్ట్ చేసింది. పవర్ స్టార్ ఫ్యాన్స్ అయితే నిధి అగర్వాల్ ని బాగా ఎంకరేజ్ చేస్తున్నారు. ఐతే వీరమల్లుకి చేసినట్టుగానే నిధి అగర్వాల్ రాజా సాబ్ కి డ్యూటీ చేస్తే మాత్రం తప్పకుండా అమ్మడికి మరింత క్రేజ్ వస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ సినిమాను మారుతి డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ సినిమా ఈ ఇయర్ డిసెంబర్ లో రిలీజ్ లాక్ చేశారు. థమన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమా టీజర్ తోనే సంథింగ్ స్పెషల్ అనిపించారు. మరి రాజా సాబ్ నిధి క్రేజ్ కొనసాగించేలా చేస్తుందా లేదా అన్నది చూడాలి. వీరమల్లు క్రేజ్ తోనే నిధికి ఒకటి రెండు ఆఫర్లు వచ్చే ఊపు కనబడుతుంది. ఇక రాజా సాబ్ కూడా వస్తే కచ్చితంగా టాలీవుడ్ లో మళ్లీ నిధి హవా మొదలయ్యే ఛాన్స్ ఉంది.

# ఖైదీ-2 తరవాత తలైవాతో మరో మూవీ

## లోకేశ్ కనగరాజ్ మరో ప్రాజెక్టుకు సిద్ధం



తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో అగ్ర నటులైన నాగార్జున, ఆమిర్ ఖాన్, సత్యరాజ్, ఉపేంద్ర, షౌబిన్ షబీర్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న లోకేష్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి స్పందించాడు. కూలీ' చిత్రాన్ని చూసిన తర్వాత రజనీకాంత్ సార్ తనతో కలిసి మరో సినిమా చేయాలని కోరారని లోకేష్ కనగరాజ్ తెలిపారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్ట్ 'కూలీ 2' కాదని లోకేష్ స్పష్టం చేశారు. 'కూలీ సినిమాకు సరైన ప్రారంభం మరియు ముగింపు ఉన్నాయి కాబట్టి, అది 'కూలీ 2' అయ్యే అవకాశం లేదు' అని ఆయన పేర్కొన్నారు. దీనిబట్టి, రజనీకాంత్, లోకేష్ కాంబినేషన్‌లో రాబోయే తదుపరి చిత్రం పూర్తిగా కొత్త కథాంశంతో ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఖైదీ 2 తర్వాత ఉంటుందని లోకేష్ వెల్లడించాడు.

# పవన్ సార్ నన్ను నమ్మారు



నటి శృతిహాజన్ ఆసక్తికర కామెంట్స్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది శృతి హాసన్. అనతి కాలంలోనే భాషతో సంబంధం లేకుండా దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. ప్రజంట్ తెలుగు, తమిళ, హింది, ఇంగ్లీష్ ఇండస్ట్రీలలో తనదైనా మార్క్ క్రియేట్ చేసుకుంటుంది. అయితే ఇండస్ట్రీ ఏదైనప్పటికి నటీ-మణుల తొలి సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోతే, వారిపై తక్షణమే విమర్శలు మొదలవుతాయి. 'ఐరన్ లెగ్' అనే అనుచితమైన లేబుల్ వేసి, సినిమా ఫలితం వారిపై మోపడం సాధారణమైంది. కానీ హీరోల విషయంలో మాత్రం దాని గురించి అంతగా పట్టించుకోరు. నటీ-మణుల పట్ల ఈ వివక్షత శ్రుతి హాసన్ కూడా కెరీర్ ప్రారంభంలోనే ఎదుర్కొందట.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి, తన బిగినింగ్ జర్నీ గురించి మాట్లాడుతూ.. గత ఫలితాల్ని పక్కనపెట్టి, నాపై నమ్మకంతో 'గబ్బర్ సింగ్'లో అవకాశం ఇచ్చిన పవన్ కళ్యాణ్ గారికి, హరీష్ శంకర్ గారికి కృతజ్ఞతలు. నన్ను వారు నమ్మి మంచి అవకాశం ఇచ్చారు. అదృష్టవంతురాలు లేదా దురదృష్టవంతురాలు అని పిలవడం నాకు ఇష్టం ఉండదు. నేను నా పనిని ప్రేమిస్తున్నాను. నటన పట్ల నా అభిరుచి నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. బాక్సాఫీస్ వద్ద '3' మూవీ పెద్దగా ఆడకపోయినా, 'కొలవెరి డి' పాట మాత్రం ఘన విజయాన్ని సాధించింది. నేటి ఓటీటీ, పాన్ ఇండియా టెండ్‌లో ఆ సినిమా విడుదలై ఉంటే, అది పెద్ద హిట్ అయ్యేదని నమ్ముతున్నాను' అని అన్నారు. అలాగే శ్రుతి హాసన్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న 'కూలీ' సినిమాలో ప్రీతి అనే పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే ఇందులో భాగంగా ఈ మూవీ గురించి కూడా మాట్లాడుతూ.. 'ఒక మ్యూజిక్ వీడియో పనిలో ఉన్నప్పుడు, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కథ చెప్పగా, వెంటనే స్క్రిప్ట్ నచ్చి ఒప్పుకున్నాను. ఈ సినిమాలో సీనియర్ నటు-డు సత్యరాజ్ కుమార్తెగా నటిస్తున్నాను. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన పాత్ర' అని చెప్పారు.

# ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో పనులు

## ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్

గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి వస్తోన్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 . మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈమూవీ షూటింగ్ దశలో ఉంది. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జక్కన్న ఇంట్లో ఎంఎం కీరవాణి మూవీ ఆడియో ఆల్బమ్ కంపోజింగ్ మొదలుపెట్టాడట. ప్రస్తుతం రాజమౌళి ఫామ్‌హౌస్‌లో ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు కొనసాగుతున్నాయని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. అంతేకాదు మ్యూజిక్ ఆల్బమ్ మేకింగ్‌లో జక్కన్న కూడా భాగం కాబోతున్నాడని టాక్. మరోవైపు సుమారు 100 మంది స్టంట్‌మెన్లు భారీ యాక్షన్ సీక్వెన్స్ కోసం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో రిహార్సల్స్ సెషన్‌లో పాల్గొంటు-న్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ థ్రిల్లింగ్ సీక్వెన్స్‌ను టాంజానియాలో సాగే మేజర్ షెడ్యూల్‌లో షూట్ చేసేందుకు జక్కన్న టీ-ం రెడీగా ఉన్నట్టు- ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మొత్తానికి జక్కన్న టీ-ం క్రేజీ అప్‌డేట్‌తో మహేశ్ బాబు ఫాలోవర్లు, అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. మహేశ్‌బాబు ఈ సినిమా కోసం ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ -టె-యిల్ లుక్‌లోకి మారిపోయి అందరిలో జోష్ నింపుతున్నాడు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు.

